

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :14  సంచిక: 07  హైదరాబాద్  2014  నవంబరు పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com**  **వార్షిక సభ్యత్వం : రూ.100/-**

## భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్రం 75వ వార్షికోత్సవం

బెంగళూరుకు సమీపంలోని భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్రం 75వ వార్షికోత్సవాన్ని 2014 డిశెంబరు 16,17 తేదీలలో నిర్వహిస్తున్నట్లు శ్రీ వి. దేవారావు (09880311569, 09731566120) ఒక ప్రకటనలో తెలిపారు. డిశంబరు 16 ఉదయం 8 నుండి ఆ మర్నాడు సాయంత్రం 5 గంటల దాకా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. మరిన్ని వివరాలకు శ్రీమతి నర్మద నగేష్ ( 09980522414) సంప్రదించగలరు.

## Discovering the Avataric Treasure

2015 ఫిబ్రవరి 13, 14 తేదీలలో మెహెరాబాద్‌లో రెండ్రోజుల సహవాస్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్, మెహెర్‌బాబా ట్రస్టు, శ్రీధర్ కేల్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 2014 సెప్టెంబరు మెహెర్‌బాబా సంచికను దయచేసి చూడగలరు.

## అమరతిథి-ఆంధ్రా గెస్టు హౌసు

2015 జనవరి 31న 46వ అవతారుని అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికులు, ముఖ్యంగా ఆంధ్రారెస్టు హౌసుకు జీవిత సభ్యత్వం చెల్లించిన వారు, వయస్సురీత్యా పెద్దవారు, తమ వివరాలను 2014 డిశంబరు 31లోగా నమోదు చేయించుకోవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై. శ్రీనివాస్ కోరుతున్నారు. గెస్టుహౌసులో వసతి సౌకర్యం ఏర్పాటులో వృద్ధులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామన్నారు. అలాగే వారందరూ అమరతిథి కార్యక్రమాలకు హాజరవ్వడానికి తగిన వాహన సౌకర్యం ఉచితంగా **24X7** గెస్టు హౌసు నుండి ఏర్పాటు చేశామని శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్రారెస్టు హౌసులో వసతి కోరు యావన్మంది బాబా ప్రేమికులు 2014 డిశంబరు 31లోగా తమ వివరాలను నమోదు చేయించుకుని తగిన ఏర్పాట్లు చేపట్టేందుకు తమ వంతు సహకారం అందించవల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు మేనేజర్, 0241-2548544 సంప్రదించగలరు.

## మెహెర్‌బాబా పత్రిక

మెహెర్ నామ వ్యాప్తికి మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.

## బాబా సందేశం

Have responsibilities but do not become attached to them.

మీ బాధ్యతలను నిర్వర్తించండి.
వాటికి బంధీలు కావద్దు!!

**- మెహెర్‌బాబా**


**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**040-65553218**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**


## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. భగవద్వచనం | 6-10 |
| 3. జూబ్లీహిల్స్ బాబా సెంటర్ | 11 |
| 4. మా మాటలు | 12 |
| 5. తెలుగు సహవాస్ | 13-18 |
| 6. చీపురుపల్లి బాబా సెంటర్ | 19 |
| 7. లార్డ్ మెహెర్ | 20-24 |
| 8. కిట్టీ దేవి | 25-36 |
| 9. మా మాటలు | 37 |
| 10. జీవిత సభ్యుల వివరాలు | 38-39 |


**ముఖ చిత్రం వెనిస్ మహానగరంలో మెహెర్‌బాబాతో కిట్టీ దేవి.**


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# అవతారుని 46వ అమరతిథి

అవతారుని 46వ అమరతిథి రెండున్నర రోజులపాటు 2015 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నారు. కాగా, 2015జనవరి 31వ తేదీ అత్యంత ప్రధానమైన రోజు. ఆ రోజున అవతార్ మెహెర్‌బాబా సమాధి ఎదురుగా మధ్యాహ్నం 12 నుండి 12.15 వరకు బాబా ప్రేమికులందరూ మౌనం పాటించే సమయమని ప్రత్యేకంగా గుర్తించాలి.

## వసతి సదుపాయం

మెహెరాబాద్‌లో వసతి సౌకర్యం కోరుకునే యాత్రికులు ఒక్కొక్కరికి రూ. 50/- చొప్పున నగదును “అమరతిథి డొనేషన్స్” పేరిట పోస్టల్ మనీ ఆర్డరు లేదా బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మెహెర్‌బాబా ట్రస్టు అడ్రస్సు – ‘అమరతిథి డొనేషన్స్”, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్ నగర్, మహారాష్ట్ర – 414 001 పంపాలి.

ఇందుకు ఆఖరు తేది 2015 జనవరి 7.

ఏడు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సొమ్ము వసూలు చేయరు.

ఎలక్ట్రానిక్ మనీఆర్డర్ ద్వారా మీరు “అమరతిథి డొనేషన్స్” పంపుతున్న ఎడల మీ పేరు ప్రక్కనే ఎంత మంది పురుషులు / స్త్రీలు తెలియచేయాలని కోరుతున్నారు. ముందుగా నగదు పంపలేని పక్షంలో 2015 జనవరి 30, 31 తేదీల్లో దిగువ మెహెరాబాద్‌లోని విచారణ కౌంటర్ల వద్ద ఒక్కొక్కరికి రూ. 100/- చొప్పున చెల్లించవలసి ఉంటుందని ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పరుపులు:** పరుపుల కాంట్రాక్టరు రెండు రోజుల బసకు ఒక్కొక్క పరుపుకు రూ. 50/- చొప్పున అద్దెకు ఇవ్వనున్నారు. ఇందుకోసం ముందుగా –శ్రీమతి ఉషా.అశోక్ సేత్, బంగ్లా నెం. 93, ఉషాకాల్, ఆనంద్‌నగర్, గుల్‌మొహర్ రోడ్, సావేడి, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర – 414 003 కు తగిన నగదును మనీ ఆర్డర్ ద్వారా పంపవలెను.

భజనలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించదల్చుకునేవారు,

శ్రీ మెహెర్‌నాథ్ బి.కల్చురీ, ట్రస్టీ, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర – 414 001, అనే చిరునామాకు 2014 డిసెంబరు 31వ తేదీ లోగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నారు.

**అమరతిథికి వెళ్ళదానికి, అవతారుని ఆశీశ్శులు అందుకోవడానికి నేటి నుండే సిద్ధంకండి!**

## సంపాదకీయం ఆధ్యాత్మికతకు ఆచరణ ప్రధానం

ప్రతి రోజూ భగవంతుడిని ప్రార్థించాల్సిన అవసరం వుందా?
ఈ ప్రశ్న చాలామందికి వస్తుంది. ప్రతి నిత్యం భగవంతుడిని ప్రార్థించడం చాలా అవసరం! ఆత్మ ద్వారానే నీలో వున్న పరమాత్మను చూడగల్గుతావు. అది ప్రార్ధన ద్వారానే సాధ్యం. ప్రార్థన ద్వారానే మీ జీవిత లక్ష్యం నెరవేరుతుంది. ఫలితాన్ని దేవుడికి వదిలిపెట్టి మంచి పనులు చేయమన్నాడు గీతాచార్యుడు అని బాబా గుర్తుచేశారు. 'మీరు ఏ పని చేస్తున్నా ఏకాగ్రత ప్రధానం. మీరు పాటలు పాడుతున్నా, భజనలు, నృత్యం చేస్తున్నా ఏకాగ్రత చూపండి. ధ్యానం చేసేటప్పుడు ఏ మాదిరి ఏకాగ్రతగా వుంటారో, ఆ మాదిరిగా ప్రతి పనిలో ఏకాగ్రత ప్రధానం. ఇదే వేదాంతం అన్నారు బాబా!! అన్నీ మరచిపోయి నాపై దృష్టి సారించండి. ప్రతి పనిలో బాబాను తలుచుకోండి!! నిరంతర నామ జపం, నిస్వార్ధ సేవ ఈ రెండు మిమ్మల్ని ఈ ప్రాపంచిక ఆకర్షణల నుండి దూరంగా వుంచుతాయి. ఆధ్యాత్మికత వైపు మీ దృష్టి సారించేలా సహాయం చేస్తాయి. మీ గురించి తక్కువగా ఆలోచించండి. బాబా గురించి ఎక్కువగా స్మరించండన్నారు మెహెర్‌బాబా. బాబా చెప్పిన ఈ మాటల్ని స్వయంగా వినిన మండలి సభ్యురాలు కిట్టీదేవి తన స్వీయ రచన **Love Alone Prevails. A Story of life wih Meher Baba** అనే గ్రంథంలో ఉటంకించారు. కిట్టీ దేవి లండన్ నివాసి. ఆమె మెహెర్‌బాబాను 1931లో దర్శించుకుంది. నాసిక్, మెహెరాబాద్‌లలో సుమారు 15 సంవత్సరాలు బాబా ఆశ్రమవాసిగా వుంది. ఆ తర్వాత, బాబా ఆదేశాల మేరకు అమెరికాలోని మిర్టిల్‌బీచ్ సెంటర్ నిర్వహణలో తన శేష జీవితం బాబా నామస్మరణలో గడిపింది. నిండు నూరేళ్ళు ఆమె జీవించింది. 1991 లో బాబాలో ఐక్యమయ్యిందామె. సుమారు అర్థ శతాబ్దం పైగా ప్రత్యక్షంగా బాబా సేవలో గడిపింది. విశేషం ఏమంటే, ఈ గ్రంథంలో ఆమె తనకు తానుగా ఒక ప్రశ్న వేసుకుని అందుకు జవాబు కూడా ఇచ్చింది. బాబా ఆశ్రమంలో మెహెర్‌బాబా మాకు నేర్పించింది ఏమిటి? లేదా ఆయన సన్నిధిలో నేను తెలుసుకున్నది ఏమిటి? ఈ ప్రశ్నలకు వివరణ ఆమె ఇలా ఇచ్చింది. అవతారుడు నిజ జీవితంలో ప్రేమ, విధేయత, నిస్వార్ధ సేవలను కేవలం ప్రబోధనలకు పరిమితం కాలేదు. ఆయన స్వయంగా ఆచరించి చూపాడు. ఆయన ఎన్నడూ పెద్ద ఎత్తున ప్రవచనాలు ఇవ్వలేదు. ఆయన ఎన్నడూ తాను చెప్పిన సందేశాన్ని తు.చ. తప్పక పాటించాలని మాపై ఒత్తిడి చేయలేదు. మెహెర్‌బాబా సాక్షాత్తూ ఈ యుగావతారుడు. పరబ్రహ్మ, పరమాత్మ. ప్రేమ మహాసాగరుడు. ఇది నా స్వీయ అనుభవం. **"నేను బోధించుటకు రాలేదు. మేల్కొల్పుటకే వచ్చాను".** ఇది మెహెరుడి సందేశం కదా!!

## పుస్తక పరిచయం

# భగవద్వచనం



**– దీవి సుబ్బారావు.**

సృష్టి గురించి దాని ప్రయోజనం గురించి తెలియజెప్పే పుస్తకాలు ఇటీవలి కాలంలో చాలా వచ్చాయి గాని, ఇంగ్లీషులో మెహెర్‌బాబా రచించిన 'గాడ్‌స్పీక్స్' వంటి గ్రంథం మరొకటి లేదని మా అభిప్రాయం. ఈ గ్రంథం చదువుతుంటే ప్రపంచంలోని గొప్ప మతాల్లో వున్న సిద్ధాంతాలు బోధనలు అన్నీ కూడా ఒకే తీగకు గుచ్చబడిన పూసల్లా వున్నాయనిపిస్తుంది. అవతారపురుషుల, ప్రవక్తల సందేశాలను మానవాళి ఏ విధంగా అపార్థం చేసుకున్నదీ తెలియజెప్పి, ఆ అపార్థాలను సరిజేసిన పద్ధతి పాఠకుల్ని ఆకట్టుకొంటుంది. మతం గురించి, తత్వశాస్త్రం గురించి అధ్యయనం చేసేవాళ్ళకు ఈ గ్రంథంలో చాలా కొత్తవి, లోతైన విషయాలు తెలుస్తాయి. గ్రంథం పూర్తిగా చదివిన తర్వాత నిజంగానే భగవద్వాణి విన్న అనుభూతి కలుగుతుంది. భగవదనుభవం ప్రత్యక్షంగా కలిగిన వ్యక్తి మాత్రమే 'గాడ్‌స్పీక్స్' వంటి గ్రంథం వ్రాయటానికి అర్హుడవుతాడు. సాక్షాత్తు భగవదవతారంగా ప్రపంచవ్యాప్తంగా వున్న ఆయన ప్రేమికుల చేత కీర్తింపబడుతున్న మెహెర్‌బాబా స్వయంగా పలికిన వాక్కులే గ్రంథ విషయంగా రూపుదిద్దుకున్నందువల్ల ఈ గ్రంథానికి గాడ్‌స్పీక్స్ – భగవద్వచనం – అన్న పేరు సార్ధకంగా వుంది. గ్రంథం పేరు కింద 'సృష్టి – దాని లక్ష్యం' అని చేర్చబడింది. ఇలా చేయటం వల్ల గ్రంథం ఏ విషయం గురించి వ్రాయబడిందో పాఠకులకు సులువుగా తెలుస్తున్నది. ఈ గ్రంథం మొదటిసారి 1955లో, రెండవసారి 1973లో ప్రచురింపబడింది. రెండు ప్రచురణలకు సంపాదకత్వం వహించింది అమెరికా దేశీయులైన బాబా ప్రేమికులు శ్రీమతి ఐవీ డ్యూస్, డాన్‌స్టీవెన్స్‌లు. గ్రంథంలో 190 పేజీలు వున్నాయి. అనుబంధంలో మొత్తం 89 పేజీలున్నాయి. ఇవి కాక మొదటి ప్రచురణకు ఐ.వీ.డ్యూస్, డాన్‌స్టీవెన్స్‌లు వ్రాసిన ఆముఖం, డాన్‌స్టీవెన్స్ వ్రాసిన పరిచయం, రెండవ ప్రచురణకు ఐ.వీ.డ్యూస్, డాన్‌స్టీవెన్స్ వ్రాసిన పరిచయం గ్రంథం మొదట్లో వున్నవి. గ్రంథం వెనుక ముఖ్య పదాల పట్టిక, ఆ పదాల అర్ధవివరణ ఇవ్వటం జరిగింది. చిట్టచివర అకారాది సూచిక వున్నది. ఇదీ గ్రంథం యొక్క స్థూల స్వరూపం. ఇక గ్రంథంలోని అసలు విషయానికి వస్తే




భగవద్వచనం గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ తప్పక చదవమని మెహెర్‌బాబా పలుమార్లు తన ప్రేమికులను ఆదేశించారు. గత అవతారకాలంలో తెలియజేయని అనేక ఆధ్యాత్మిక విషయాలు ఈ గ్రంథంలో వివరించినట్లు మెహెర్‌బాబా పేర్కొన్నారు. ఒరిజినల్ ప్రతి ఇంగ్లీషులో వుంది. మెహెర్‌బాబా పాఠకుల కోసం ప్రత్యేకంగా, సరళమైన, వ్యావహారిక తెలుగులో అనువాదంలో భగవద్వచనం అందించాలని సంకల్పించాం!!

గ్రంథంలో మొత్తం పది అధ్యాయాలు వున్నాయి. మొదటి ఎనిమిది అధ్యాయాలు బాబా రచన. మిగిలిన తొమ్మిది, పది బాబా ప్రత్యక్ష పర్యవేక్షణలో మండలి సభ్యుడు ఏరుచ్ జెస్సావాలా చేసిన రచన. గాడ్‌స్పీక్స్‌లో వున్న విషయాన్ని సంక్షిప్తంగా ఇలా చెప్పుకోవచ్చు. పరమాత్మ సముద్రం అనుకొంటే అందులో ఉండే నీటిబొట్టు ఆత్మ. నీటి బొట్టు ఎప్పుడూ సముద్రంలో వున్నట్టుగానే ఆత్మ ఎప్పుడూ పరమాత్మలోనే వున్నది. ఆత్మ వేరు, పరమాత్మ వేరు కాదు. ఈ సంగతి మొదట్లో ఆత్మకు తెలియదు. తెలుసుకోవటానికి ఆత్మ సుదీర్ఘ ప్రయాణం చేస్తుంది. ఆ ప్రయాణం ఎక్కడ నుండి ఎక్కడి వరకు అంటే, తెలియని దైవత్వం నుండి తెలిసిన దైవత్వం వరకు. తానెవరో తెలియని తనం నుండి తానెవరో తెలిసిన తనం వరకు. నేనెవరిని అనే ప్రశ్న నుండి 'నేను భగవంతుడను' అనే సమాధానం వరకు ఈ ప్రయాణంలో ఆత్మ కొన్ని నిర్దిష్టమైన దశలను దాటుకొని గమ్యాన్ని చేరుకొంటుంది.

## మొదటి దశ పరిణామం:

సృష్టి మొదలు అవటానికి ముందు వున్న స్థితి ఏమిటో ఎలాంటిదో ఎవరూ చెప్పలేరు. అలాంటి స్థితిలో పరమాత్మ తప్ప వేరే ఏమీ లేదు. ఆ స్థితిలో వున్న పరమాత్మకు తానెవరో తనకు తెలియదు. తానెవరో తెలుసుకోవాలి అనే ఒకానొక ఊహ పరమాత్మలో కలిగింది. ప్రశాంతంగా వున్న సముద్రంలో గాలి వీస్తే కదలిక కలిగి ఎట్లా బుడగలు ఏర్పడతాయో, అట్లా ఆ ఊహ వల్ల సృష్టి ప్రారంభమైంది. ఆ ఊహే ఆత్మ యొక్క చైతన్యం అభివృద్ధి దిశగా పరిణామం చెందటానికి దోహదపడుతుంది. చైతన్యం పరిణామం చెందే క్రమంలో ఆత్మ అనేకమైన రూపాలు, ఒకదాని తర్వాత ఇంకొకటి వరుసగా పొందుతూ, ముందుకు సాగుతుంది. చైతన్యం అభివృద్ధి చెందుతున్న కొద్దీ అందుకు అనుగుణంగా రూపం కూడా అభివృద్ధి చెందుతూ మారుతూ వుంటుంది. ఈ మార్పుకి, పరిణామానికి అంతిమ లక్ష్యం మానవరూపం పొందటమే. మానవ రూపం పొందటంతో పరిణామం ఆగిపోతుంది. మానవరూపం పొందటానికి ముందు

ఆత్మ – రాయి, లోహం, మొక్క, పురుగు, చేప, పక్షి, జంతువు – రూపాలను ఒకదాని తరువాత ఒకటి పొందుతూ వుంటుంది. తదుపరి ఉన్నత రూపం పొందినప్పుడల్లా చైతన్యం పెరుగుతుంటుంది. మానవ రూపం వచ్చినాక ఆత్మకు సంపూర్ణ చైతన్యం సిద్ధిస్తుంది. అలా సిద్ధించటంతో ఆత్మ చేసే మొదటి దశ ప్రయాణం ముగుస్తుంది. ఈ ప్రయాణ మార్గంలో ఏడు మెట్లు వున్నవి. రాయి నుండి మానవుడి వరకు వున్న పరిణామ దశనే ఈ మెట్లు. ఈ ప్రయాణాన్ని అధోముఖ ప్రయాణం, దిగువకు చేసే ప్రయాణం అని అనవచ్చు. పరిణామ దశలో ఆత్మ చైతన్యాన్ని సంతరించుకోవటంతో పాటు, సంస్కారాల్ని కూడా పోగుచేసుకొంటుంది. సంస్కారాలు అంటే వెనెకటి అనుభవాల గుర్తులు. ఏ సంస్కారాలు అయితే చైతన్యం అభివృద్ధి చెందటానికి సాయపడినవో, ఆ సంస్కారాలనే మనిషి జన్మ ఎత్తిన తర్వాత, ఆత్మ తనను తాను తెలుసుకోవటానికి ఆటంకంగా, అడ్డుతెరగా నిలుస్తాయి. ఆ ఆటంకాన్ని తొలగించుకోవటానికి ఆత్మచేసే తదుపరి ప్రయాణంతో రెండవ దశ మొదలవుతుంది. మొదటి దశ పరిణామం అయితే రెండో దశ పునర్జన్మ.

## రెండో దశ పునర్జన్మ:

జీవాత్మ కచ్చితంగా ఎనభై నాలుగు లక్షల సార్లు మానవ రూపంలో పుడుతుంది. కొన్నిసార్లు స్త్రీ గా, మరి కొన్నిసార్లు పురుషుడుగా, అన్ని జాతుల్లో, అన్ని దేశాల్లో. పరిణామ దశలో సంస్కారాలు బలపడి గట్టి బంధనంగా ఏర్పడుతుంది.
పునర్జన్మ దశలో ఆ సంస్కారాలు బలహీనపడి వదులు అవుతాయి. అనేక జన్మలు కలగటం వల్ల పేరుకుపోయిన వివిధ రకాల సంస్కారాలు అన్నింటిని అనుభవించటానికి అవకాశం ఏర్పడుతుంది. ఒకవైపు ఉన్న సంస్కారాలు అనుభవించటం ద్వారా ఖర్చు అవుతుంటే, మరో వైపు కొత్త సంస్కారాలు ఏర్పడుతుంటాయి. ఇలా కొత్తగా ఏర్పడిన సంస్కారాల్ని అనుభవించటానికి మళ్ళీ జన్మ ఎత్తవలసి వస్తుంది. ఈ విధంగా జన్మపరంపర కొనసాగుతూ వుంటుంది. ఎంతవరకైతే చైతన్యం, తాను భౌతిక శరీరం అనే భావనతో వుంటుందో, అంతవరకు దాని దృష్టి బయటకే ప్రసరిస్తూ వుంటుంది. ప్రాపంచిక విషయాలు ఎందుకూ కొరగానివని ఎప్పుడైతే తెలిసివస్తుందో, అప్పుడు బాహ్య దృష్టి నశించి, అంతర్ దృష్టి మొదలవుతుంది. జీవిత లక్ష్యం చేరుకొవటానికి ఆధ్యాత్మిక మార్గంలో అడుగుపెట్టటం జరుగుతుంది. దీనితో ప్రయాణంలోని రెండవ దశ ముగిసి మూడో దశ మొదలవుతుంది. ఈ మూడో దశ పేరు అంతర్గత ప్రయాణం లేక ఆధ్యాత్మిక ప్రయాణం. జీవాత్మ చేసే చివరి ప్రయాణం ఇదే. ఈ ప్రయాణాన్ని ఊర్ధ్వముఖ ప్రయాణం లేక ఎగువకు చేసే ప్రయాణం అని అంటారు.

**మూడో దశ అంతర్గత ప్రయాణం:** ఆధ్యాత్మిక ప్రయాణం ఏడు మెట్లు మీదుగా

సాగుతుంది. ఈ మెట్లనే భూమికలు అంటారు. స్థూల భూమిక దాటిన తర్వాత ఇవి వుంటాయి. మొదటి నాలుగు సూక్ష్మ భూమికలు. ఐదు, ఆరు కారణ భూమికలు. ఏడవది విజ్ఞాన భూమిక. భగవంతుని ప్రత్యక్ష అనుభూతి, ఆత్మ సాక్షాత్కారం ఏడవ భూమిక చేరుకొన్నాక కలుగుతుంది.

ఏడవ భూమికను చేరుకోవటం అంటే సృష్టి లక్ష్యాన్ని చేరుకోవటం అన్నమాట. ఆత్మ సాక్షాత్కారం పొందిన జీవి తాను వేరు, భగవంతుడు వేరు అని కాక తాను, భగవంతుడు ఒక్కటే అని అనుభవ పూర్వకంగా తెలుసుకొంటాడు.

అన్ని బంధనాల నుండి విముక్తుడవుతాడు. అలా విముక్తి చెందిన వారిలో నుండి కొందరు సద్గురువులుగా వుంటూ, అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్నవారికి సరైన తోవ చూపిస్తుంటారు. అధర్మం పెచ్చుపెరిగినప్పుడు వారు భగవంతుని ప్రార్థించి భూమీ్మదకు మానవునిగా అవతరింపజేస్తారు. సంగ్రహంగా గాడ్‌స్పీక్స్‌లో వున్న విషయం ఇదీ. బాబా రచనలన్నింటిలో కూడా ఈ విషయమే వివిధ రూపాల్లో వస్తుంటుంది.

ఈ గ్రంథాన్ని మూడు భాగాలుగా విభజించవచ్చు.

## మొదటి భాగం:

రెండు నుండి ఏడవ సంఖ్య వరకు వున్న అధ్యాయాలు మొదటి భాగం కిందకు వస్తాయి. రెండవ అధ్యాయం సంస్కారాల ద్వారా ఆత్మ ఏ విధంగా చైతన్యాన్ని సంతరించుకొంటుందో దాన్ని తెలుపుతుంది. మూడవ ఆధ్యాయం చాలా చిన్నది. మూడు పేజీల్లో వున్నది. ఇందులో రెండవ అధ్యాయంలో చెప్పిన విషయాన్నే మళ్ళీ సంగ్రహంగా చెప్పటం జరిగింది. పరిణామ దశ నుండి పునర్జన్మ దశ వరకు జరిగిన పురోగతిని నాలుగవ అధ్యాయంలో వివరించటం జరిగింది. ఐదవ అధ్యాయం, ఏడు భూమికల గుండా ఆత్మసాగించే ఆధ్యాత్మిక ప్రయాణం గురించి వివరిస్తుంది. ఆరవ అధ్యాయం ఆధ్యాత్మిక మార్గంలోని ఏడు భూమికల గురించి చెప్తుంది. ఏడవ ఆధ్యాయం సూఫీల కవితాత్మక ప్రతీకలైన తెరలను గురించి వివరిస్తుంది. భగవత్ సాక్షాత్కారానికి అడ్డువచ్చే వివిధ రకాలైన కోరికలే ఈ తెరలు.

**రెండవ భాగం:**

ఎనిమిదవ అధ్యాయం ఒక్కటే రెండవ భాగం కిందకు వస్తుంది. మిగతా అన్నిటికంటే ఈ అధ్యాయం పెద్దది. 75వ పేజీ నుండి 155వ పేజీ వరకు విస్తరించి వున్నది. మొదటి పరాత్పర పరబ్రహ్మ స్థితి గురించి, శూన్యావస్థ గురంచి సృష్టి ప్రారంభం గురించి, పరిణామం, పునర్జన్మ, ఆత్మ సాక్షాత్కారం గురించి, సద్గురువుల గురించి, చెప్పటం జరిగింది. తర్వాత సుషుప్తి, స్వప్న, జాగ్రవస్థల గురించి, భగవంతుని సృష్టి, స్థితి, లయ కృత్యాల గురించి, భగవంతుని అనంత జ్ఞాన, శక్తి, ఆనందముల గురించి

వివరించటం జరిగింది. చివరిగా ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిలో వున్నవారి గురించి, సద్గురువుల గురించి, అవతారపురుషుని గురించి చర్చించటం జరిగింది.

## మూడో భాగం:

తొమ్మిదో అధ్యాయం మూడో భాగం కిందకు వస్తుంది. దీనిని రచించింది బాబా శిష్యుడైన ఏరుచ్ అని చెప్పబడింది. రానో గెయిలీ అనే బాబా ప్రేమికురాలు బాబా చెప్పిన విధంగా ఒక రేఖా చిత్రాన్ని గీసింది. ఆ రేఖా చిత్రాన్ని ఆధారం చేసుకొని చెప్పిన వివరణే ఈ అధ్యాయం. 'భగవంతుని పది దశలు' అని ఈ అధ్యాయం పేరు. మొత్తం గాడ్‌స్పీక్స్ గ్రంథం యొక్క సంక్షిప్త రూపమే ఈ అధ్యాయం. గ్రంథంలో చాలాచోట్ల చెప్పిన విషయాన్నే ఇంకో విధంగా చెప్పటం కనిపిస్తుంది. గ్రంథంలో బాబా పునరుక్తి ఎందుకు చేశారు అంటే ఇలా సమాధానం చెప్పుకోవచ్చు. గ్రంథస్థ విషయం తేలికైనది కాదు. ఒకసారి చదివి పక్కన పెట్టవలసింది కాదు. మళ్ళీ మళ్ళీ చదివి నెమరుకు తెచ్చుకొని మననం చేసుకోవలసింది. అందుకు తగ్గట్టుగా ఒకసారి చెప్పిన విషయాన్నే తరువాత కూడా చెప్పటం జరిగింది. ఆ విధంగా పునరుక్తి వల్ల పాఠకులకు లాభమే కాని నష్టం కలుగదు. 2 నుండి 9వ అధ్యాయం వరకు పోగా మిగిలినవి 1, 10 అధ్యాయాలు, 1వ అధ్యాయం గ్రంథానికి ప్రాతిపదికలాంటిది. అందులో కొన్ని ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలను, పారిభాషిక పదాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఆత్మ, పరమాత్మ, భూమికలు, సంస్కారాలు గురించిన ప్రాథమిక సమాచారం ఇందులో వున్నది. 10వ అధ్యాయంలో గ్రంథం ముగింపు వుంది. భగవంతుణ్ణి మేధస్సుతో, తర్కంతో తెలుసుకోలేమనీ, దివ్య జీవనం అవలంబించటం ద్వారానే భగవంతుడిని చేరుకోగలమనీ అందులో తెలియజేయబడింది. 192 నుండి 289వ పేజీ వరకు వున్న అనుబంధంలో మొత్తం 37 విషయాల మీద వివరణ వున్నది. 'సంస్కారాలతో కూడిన చైతన్యం' అనే విషయంతో మొదలు పెట్టి, స్థూల భూమికకు, సూక్ష్మ భూమికకు మధ్య వుండే ఆస్ట్రల్ ప్రపంచం వరకు 37 విషయాల మీద వివరణలు వున్నవి. ఈ అనుబంధంలో ముఖ్యమైంది 'డివైన్ థీమ్' అనే వ్యాసం, 9 పేజీలలో (220 నుండి 228 వరకు) వున్నది. గాడ్‌స్పీక్స్‌లో వున్న విషయాన్ని ఇందులో సంక్షిప్తంగా చెప్పటం జరిగింది. చిట్ట చివరగా 280 పేజీలో గ్రంథ పరిసమాప్తి 'ఎపిలోగ్' ఈ విధంగా చేయబడింది. భగవంతుడు అంతటా వున్నాడు. అన్నీ చేస్తున్నాడు. భగవంతుడు మనలో వున్నాడు. అన్నీ తెలుసుకొంటున్నాడు. భగవంతుడు మన బయట వున్నాడు. అన్నీ చూస్తున్నాడు. భగవంతుడు మనల్ని మించి వున్నాడు. అంతా అయివున్నాడు. ఉన్నది భగవంతుడు ఒక్కడే. గ్రంథం పూర్తిగా చదివిన తర్వాత నిజంగానే భగవద్వాణి విన్న అనుభూతి కలుగుతుంది.

# జూబ్లీ హిల్సు బాబా సెంటర్ వార్షికోత్సవం



జూబ్లీ హిల్సు బాబా సెంటర్ వార్షికోత్సవం 2014 నవంబరు 9 ఉదయం 7 నుండి సాయంత్రం దాకా కడు రమ్యంగా జరిగింది. విశేషంగా హైదరాబాద్ నగరానికి చుట్టుప్రక్కల గల పలు పట్టణాలు, గ్రామాలలో గల బాబా సెంటర్‌ల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అవతారుని సందేశాలపై నాటికలు, భజన గీతాలు, నృత్యాలుతో పాటు చక్కని చలనచిత్రాన్ని ప్రదర్శించారు. శ్రీ బి. రామక్రిష్ణయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతక్రితం 2014 అక్టోబరు 19న ఖోజాగూడాలో మెహెర్‌బాబా నిర్వహించిన మనోనాశ్ కార్యక్రమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాగా, ఇంతకాలం ఖోజాగూడా మనోనాశ్ కొండకి వెళ్ళాలంటే, వయస్సురీత్యా పెద్దవారికి చాలా కష్టంగా వుండేది. ఇప్పుడా శ్రమ తప్పింది. కార్లలో లేదా స్కూటర్లపై ఎంచక్కా కొండ వరకూ ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్ళగల సౌకర్యం స్థానిక బాబా సెంటర్ నిర్వాహకులు చేపట్టారు. సుమారు నూరు వాహనాలకు సరిపడ పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. వీలు చిక్కితే బాబా ప్రేమికులు ఖోజాగూడా మనోనాశ్ కొండను సందర్శించవల్సింది. అలాగే మరోమాట, జూబ్లీ బాబా సెంటర్‌లో ప్రతి నెలలో కనీసం ఒక రోజున ఉదయం 7 నుండి సాయంత్రం 7 దాకా వాలంటీర్లుగా పనిచేసేందుకు సెంటర్ నిర్వాహకులు స్థానిక బాబా ప్రేమికులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి గల బాబా ప్రేమికులు శ్రీ రాజేంద్ర మెహెర్ (98490-46848), కార్యదర్శి, సంప్రదించగలరు.



# బాబాలో ఐక్యం

విశాఖపట్నం వాస్తవ్యులు మెహెర్ శ్రీ పి. కూర్మనాయకులు 27.10.2014 సోమవారం మధ్యాహ్నం 2 గం.లకు బాబాలో ఐక్యమైనారు. మెహెర్‌బాబా ప్రేమికునిగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ నిరంతరం ఆయన స్మరణ చేస్తూ, ఆఖరి శ్వాస వరకు అవతారుని నామం స్మరిస్తూ ప్రభుని తలంపుతో చివరి శ్వాస విడిచిన ధన్యజీవి. బాబా ప్రేమలో ఈయన ఒక మస్తులాంటి వాడని సి.హెచ్.వి.రామకృష్ణ, విశాఖపట్నం ఒక ప్రకటనలో తెలిపారు.

*****



శ్రీమతి పాకలపాటి దమయంతిగారు (84) ప్రియతమ బాబా నామస్మరణతో 17.10.2014న నల్లజర్లలో బాబాలో చేరారు. ఈమె స్వగ్రామం నల్లజర్ల మండలం, శింగరాయిపాలెం. ఈమె 50 సంవత్సరాల నుండి బాబా సేవలో వున్నారు. ప్రతిరోజూ రెండు పూటలా "మెహెర్ చాలీసా' చదువుతుంటారు. ఇంగ్లీషు రాకపోయినా, బాబా ప్రార్థన మాత్రం రెండు పూటలా తెలుగులో, ఇంగ్లీషులో చదువుకుంటారు. 1954వ సంవత్సరంలో గోపాలపురంలో బాబా దర్శన భాగ్యం పొంది, అప్పటి నుండి బాబా సేవలో తరించారామె. వీరి కుమార్తె, మనవడు శ్రీమతి కఠారి రత్నం, చక్రపాణిలు నల్లజర్లలో బాబా కేంద్రం నడుపుతున్నారు. ఆమెకు బాబాలో శాంతి కలగాలని కోరుతూ అన్ని కేంద్రాలలో సంతాపం ప్రకటించినట్లు డాక్టర్ విజయసారధి, తాడేపల్లిగూడెం, ఒక ప్రకటనలో తెలిపారు.

*****

శ్రీ జి. శంకర్‌రెడ్డి, రిటైర్డ్ యం.ఆర్.ఒ., నిజామాబాద్ గారి భార్య శ్రీమతి గుజ్జల భూమవ్వ (67) 28.10.2014న బాబాలో ఐక్యమయినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలియజేశారు. శ్రీమతి భూమవ్వ నిత్యం బాబా నామస్మరణలో గడిపేవారని, అలాగే 1979 నుండి ఎట్టి పరిస్థితులలోనూ మెహెరాబాద్‌లో అవతారుని అమరతిథికి హాజరయ్యేవారని తెలిపారు.

# మీ అభిప్రాయాలు

మెహెర్‌బాబా సంచికలో ప్రచురించే పలు శీర్షికలపై మీ అభిప్రాయాలను పోస్టుకార్డుపై తెలియజేయండి. ఇందుకు మీ చేవ్రాలు, చిరునామా వ్రాయవల్సిన పనిలేదు.

# తెలుగు సహవాస్

నవంబరు 14న మెహెరాబాద్‌లో పేదలకు అన్నదానం ఉందని,
నవంబరు 15న పింపలగాం తీసుకెళతామని బాబా అన్నారు.
నేను జలుబుతో బాధపడకుంటే విచ్చేసిన సహవాసీలకు ఒక్కొక్కరికీ రెండు నిముషాల చొప్పున ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తానని అన్నారు.
ఉపాసనీ మహారాజ్ ఆశ్రమంలో ఉన్న గోదావరి మాయి నాకు యశోద లాంటిదని అంటూ, ఆమెను కూడా ఈ సహవాస్ కార్యక్రమానికి రావల్సిందిగా ఆహ్వానించాను.
ఆమె గత వారం జరిగిన గుజరాతీ సహవాస్‌కి హాజరయ్యింది.
ఈ సహవాస్ అయిపోయిన తర్వాత రెండ్రోజులపాటు సాకోరీ వెళ్ళాలనుకుంటున్నానన్నారు.
తిరిగి డబ్బు గురించి మాట్లాడుతూ డబ్బు ఎలా వస్తుందో దాన్ని అలా సద్వినియోగపరుస్తున్నామన్నారు.
ఇక్కడ వున్న ప్రేమికులు చాలామంది వారి సర్వస్వం వదిలిపెట్టి నాకు అంకితమై, నాపై ఆధారపడి ఉన్నాయన్నారు.
అలా కొన్ని కుటుంబాలు ఉన్నాయి.
వారందరూ కొన్ని సంవత్సరాలుగా నాపై ఆధారపడి ఉన్నారు.
నేను వారి అవసరాలకు తగిన ఖర్చు చేయవల్సి ఉంటుంది.
తగినంత డబ్బు ఉంటే నేను మస్తుల కార్యక్రమానికి, పేదల అన్నదానానికి, మరి ఇతర ఖర్చులకి ఖర్చుచేస్తుంటాను.
ఇంత చేస్తున్నప్పటికీ నేనెవరి బాధ్యతల్ని నాపై వేసుకోలేదు.
ఇక్కడ నెలకు రమారమిన 8 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఖర్చు ఉంటుంది. అమెరికన్ ప్రేమికురాలు ఎలిజిబెత్ పాటర్‌సన్, ఆమె సర్వస్వం నాకు అంకితమిచ్చింది. ఆమె నన్ను ఎంతో ప్రేమిస్తుంది.
సుమారు 500 ఎకరాల భూమిని అమెరికాలోని మిర్టిల్‌బీచ్ అనే ప్రాంతంలో నా కేంద్ర స్థాపన కోసం ఉచితంగా ఇచ్చిందామె.
నేను నవజీవనానికి బయలుదేరే ముందు నా యావదాస్థిని పలువురి ప్రేమికులకు ఇచ్చివేశాను. నవ జీవనం అందులోని కష్టాల గురించి బాబా మరింత వివరించారు. ఇటీవల సతారాలో నా ఏకాంతవాసం ముగిశాక మండలి ప్రేమికుడైన విష్ణు మాస్టార్ వచ్చే నెల ఖర్చుల గురించి ఎలా బాబా అని అడిగాడు. నా కార్యకర్తలని, నా ప్రేమికులని ఇక్కడికి

పిలవాలని నా మనస్సులో ఉందని చెప్పాను.
ఈ నెల ఎచ్చాలకు సరిపడ డబ్బులేదు, మరి ప్రేమిక సహవాస్ ఎలా నిర్వహిస్తావని విష్ణు మాస్టర్ నన్ను అడిగాడు. నా మండలి సభ్యులందరికి ఏర్పాటు చేయబోయే సహవాస్ గురించి చెప్పాను. అలాగే మరో 20 మంది విరాళాలు ఇవ్వగల నా ప్రేమికులకి ఈ విషయం చెప్పాను.
ఆ తర్వాత ఈ ప్రేమికుల సంఖ్య మరింత పెరిగింది.
చాలామంది తమ విరాళాలు ఇవ్వడానికి ముందుకొచ్చారు.
సుమారు 30 వేల రూపాయలు ఇప్పటిదాకా జమయినాయి.
ఆ నగదుని మండలి సభ్యుడైన పెండు దగ్గర వుంచాను.
ఈ నగదులో సుమారు 20 వేల రూపాయలు భోజనం – వసతి కోసం ఖర్చు చేయాలని, 10 వేల రూపాయలు పేదల కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రక్కన పెట్టాలని చెప్పాను.
ఈ కార్యక్రమాలు ఇంకా పూర్తికాకమునుపే సుమారు 5 వేల రూపాయల లోటు వచ్చింది. దానిని తెలుగు బాబా ప్రేమికులు శ్రీ కుటుంబశాస్త్రి, డా॥ కనకదండి వారంతట వారుగా విరాళంగా అందజేశారు.
అలాగే, మరో 10 వేల రూపాయలు కూడా వారు అందజేశారు.
మరో విశేషమేమంటే నేను ఎంత కావాలని అడిగితే, అడిగిందే తడవుగా వారు తమ సహాయం అందించారు.



నా ఎడల వారికి గల ప్రేమ, విధేయతలకు నాకెంతో సంతోషంగా వుంది.
ఈ ప్రస్తుత సమయంలో నా జేబులు ఖాళీగా వున్నాయి.
షిరిడి సాయి నాలో ప్రవేశించాడు. ఇప్పుడు సాయిబాబా మాట్లాడుతున్నాడని
బాబా ఇలా అన్నారు. రాబోయే ఏడాదికి సంబంధించిన నా ప్రణాళికను
మీ ముందుంచాను. ఇదేదో నా వాగ్దానం అనుకోవద్దు.
ఈ ఏడాది కాలంలో నాపై ఆధారపడిన వారందరికీ తగిన ఏర్పాట్లు చేయవల్సి
వుంటుంది. 1955 డిసెంబర్ నుండి 1956 జనవరి వరకు
సుమారు 14 నెలలు నేను నాపై ఆధారపడినవారందరికీ దూరంగా వుంటాను.
ఈ విషయాలన్నింటినీ డాన్‌స్టీవెన్స్ అమెరికాకు తిరిగి వెళ్ళాక,
అక్కడ తమవారందరికీ చెప్పాలని నేను కోరుకుంటున్నాను.
అక్కడివారు కూడా ఈ విషయంలో తగిన ధన సహాయం చేయాలని కోరుతున్నాను.
ఇక్కడ సమావేశమైనవారు ఎవరైనా విరాళం ఇవ్వదల్చుకుంటే ప్రేమగా ఇవ్వవచ్చు.
ఒకవేళ ఎవరైనా విరాళంగా ఇవ్వలేని పక్షంలో మరేమీ ఫర్వాలేదు.
పాశ్చాత్యులు పలువురు పంపుతారు.
అలాగే గుజరాతీయులు కూడా చాలామంది తమ విరాళాలు అందజేస్తారు.
తెలుగువారు కూడా తమకు తోచినది పంపమన్నారు.
కాకాబారియా వాటిని అందుకుంటాడని
నేను ఏకాంతవాసంలో వున్న 14 నెలల సమయంలో
కాకాబారియా మీరు పంపే విరాళాలను అందుకుంటాడని చెప్పారు.
ప్రతివారు కనీసం ఒక రూపాయినైనా విరాళం ఇవ్వాలని అన్నారు.
నా కార్యక్రమంలో మీరు పంపే ఆ ఒక్క రూపాయి తగిన భాగస్వామ్యం
పొందుతుందన్నారు. ప్రేమతో ఒక్క రూపాయి పంపినా అది కొన్ని వేల రూపాయలతో
సమానమన్నారు. అయితే లక్ష రూపాయిలు ఇవ్వగల్గినవారు తప్పక ఇవ్వొచ్చని
బాబా చమత్కరించారు. ఆనాడు లక్ష రూపాయలంటే నేటి కోటి రూపాయలతో
సమానం కదా !! అందుకనే కామోసు, ఏరుచ్ ఈ సంభాషణలో కలుగజేసుకుంటూ
లక్ష రూపాయలు ఎవరు ఇవ్వగలరు బాబా అని అన్నాడు.
మద్రాసు నుంచి వచ్చిన ఎ.సి.యస్. చారి ఎందుకివ్వలేరు?
లక్ష రూపాయిలు ఇవ్వగల్గినవారూ వున్నారన్న ఉద్దేశంతో అన్నారు.
బాబా ఈ విషయంపైనే మరింత వివరణ ఇస్తూ,
కాకాబారియాకు మీరు ఇప్పుడేమీ ఇవ్వవల్సిన పని లేదు.
మీ ఊర్లకు వెళ్ళి, మీ వీలు చూసుకుని కాకాబారియా పేరిట పోస్టులో పంపండి.
విరాళాలు పంపినవారందరి జాబితాను కాకాబారియా తయారుచేస్తాడు.

ఇందుకోసమని చెప్పి, మీ ఊర్లలో బాబా విరాళాల కోసం గడప గడపకు,
ప్రతి ఇంటికీ వెళ్ళి అడగొద్దని బాబా హెచ్చరించారు.
ఈ విషయాన్నే మీ తోటివారందరికీ కూడా చెప్పండి. ఎవరినీ బలవంతపెట్టకండి.
మీరు ఇక్కడ ఏది విన్నారో దానిని స్పష్టంగా అందరికీ తెలియజేయండి.
మండలి సభ్యుడైన పెండు ఈ సహవాస్‌కు అయిన ఖర్చునంతా లెక్కరాసి దాని
ప్రతులను అందరికీ అందజేస్తాడు. ఏమైనా నగదు మిగిలితే దానిని డా॥ కనకదండి,
కుటుంబశాస్త్రిలకు అందజేస్తాడు. ఇక్కడున్నవారందరికీ ఆ జమా ఖర్చుల జాబితా
పంపబడుతుంది. ఆ తర్వాత ఏడు రోజులపాటు ఎవరెవరు ఉపవాసం
ఉండదల్చుకున్నారో అని బాబా అనగానే ఓ 20 మంది సహవాసీలు లేచి నిలబడ్డారు.
ఈ 20 మందిలో ఓ ఐదుగురిని మాత్రమే నేను ఉపవాసం చేసేందుకు ఎంపిక
చేస్తాను. మిగిలినవారు ఎవరూ బాధపడవద్దని బాబా అన్నారు.
నాకు అందరూ సమానమే అన్నారు. కుటుంబశాస్త్రి గారిని
ఉపవాసం చేసేందుకు అంగీకారం తెలిపేముందు మరోమారు ఆలోచించమన్నారు.
ఏడు రోజులపాటు కేవలం నీళ్ళు త్రాగుతూ ఒక గదిలో కూర్చుని ఉపవాసం
ఉండటం అంత కష్టమైన విషయం కాదన్నారు.
బాబా కార్యదర్శి ఆదీ-కె-ఇరానీ ఒక సందర్భంలో 21 రోజులు కేవలం
మంచినీరు త్రాగుతూ ఉపవాసం ఉన్నాడన్నారు.
కాగా కోడూరి కృష్ణారావు, వై. రంగారావు, డా॥ కనకదండి, కుటుంబశాస్త్రి,
టి. మెహెర్ ప్రసాద్‌లను మాత్రం ఈ ఉపవాసం కార్యక్రమం కోసం బాబా ఎంపిక
చేశారు. వీరందరికీ తగిన నియమావళి అందిస్తామన్నారు.
ఉపవాసానికి ఎంపిక కానివారిని ఉద్దేశించి బాబా మాట్లాడుతూ,
మీరేమీ బాధపడవద్దు అన్నారు. ఉపవాసానికి మీ అంగీకారాన్ని
తెలియజేయడమే పెద్ద ఉపకారం అన్నారు. అది ఉపవాసం ఉండటంతో
సమానం అని అన్నారు. కాబట్టి మీరేమీ బాధపడొద్దని మరోమారు
ఓదార్పుగా బాబా అన్నారు. నేను సర్వజ్ఞుడ్ని, నాకు అన్ని విషయాలు తెలుసు.
అనంత జ్ఞానం, అనంత శక్తి, అనంత ఆనందాన్ని. జ్ఞానసాగరుడుని.
అయినప్పటికీ నా జీవితంలో ప్రతి క్షణం శిలువ వేయబడుతున్నాను.
ఇది సత్యం. నమ్మలేని నిజం. అదే సమయంలో నేను మీ అందరిలో ఉన్నాను.
ఈ విషయాన్ని మీరు అనుభవించగలిగితే మీకు అన్నీ అర్థమవుతాయి.
నేనేదో గొప్పవాడిని, మీరు చిన్నవారని అనుకోవద్దు.
మనందరం ఒక్కటే అని బాబా బోధన చేశారు.
మీరు పలువురు సాధువుల్ని, సత్పురుషుల్ని, సన్యాసుల్ని ఇలా పలువుర్ని కలవడం,

వారికి ప్రణమిల్లడం పట్ల నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.
వారందరూ కూడా నాలో ఒక భాగమే.
మీరు అనుకున్నట్లు ఆ సత్పురుషులు గొప్పవారు, గౌరవనీయులులైతే
మీరు తప్పక వారికి నమస్కరించవచ్చు, గౌరవించనూ వచ్చు.
అయితే, మీకు భగవంతుని గురించి తెలుసుకోవాలని ఉంటే
మీరు నన్ను అనుసరించండి. నా కొంగును పట్టుకోండి.
మీకు భగవంతుడు కావాలనుకుంటే, మానవ జీవిత లక్ష్యమైన భగవదైక్యం కోసం
నా కొంగును గట్టిగా పట్టుకోండి.
ఆరోగ్యం, ధనం, పేరు ప్రఖ్యాతులు, పిల్లలు ఇలా ఐహిక వాంఛలు తీరాలంటే
మీరు దయచేసి నా వద్దకు రావద్దండి అని బాబా స్పష్టం చేశారు.
మీ కోరికలు తీర్చేందుకు ఎందరో సాధుసత్పురుషులు దేశంలో ఉన్నారన్నారు.
నేను అత్యంత ధనికుడైన వ్యాపారస్థుడి లాంటివాడిని.
ప్రపంచ వాణిజ్యాన్నంతటిని తన గుప్పిటలో బంధించే వ్యాపారి లాంటివాడిని నేను.
హాఫీజ్ సూక్తిని నొకదానిని బిగ్గరగా చదవమని మండలి సభ్యుడైన
అలోబాను ఆదేశించారు.
ఆ తర్వాత దాని సారాంశం తెలియజేస్తూ బాబా ఇలా అన్నారు.
వాణిజ్య రంగంలో మూడు రకాలైన వ్యాపారస్తులు ఉంటారన్నారు.
వ్యాపారంలో తమ గుత్తాధిపత్యంతో మార్కెట్‌లో అమ్మకాలు–కొనుగోళ్ళను
శాసించే వ్యాపారులు. వీరిని వ్యాపార రంగంలో రారాజులనొచ్చు.
2) హోల్‌సేల్ వ్యాపారస్థులు. 3) చిల్లర వర్తకులు.
చిరిగిపోయిన గుడ్డలను కుట్టుకునే సూది కావాలంటే వ్యాపార రంగంలోని
రారాజులుగా చెలామణి అవుతున్న వారి దగ్గరకి ఎవరూ వెళ్ళరు.
అలాగనిచెప్పి హోల్‌సేల్ వ్యాపారస్థుల దగ్గరకు ఎవరూ వెళ్ళరు.
కేవలం చిల్లర వ్యాపారి దగ్గరకు వెళితే,
వారికి కావల్సిన సూది చౌకగా, సులభంగా దొరికిపోతుంది.
అలాగే, భౌతికమైన ఐహిక వాంఛలు తీర్చాలని నా దగ్గరకు రావడం వల్ల
ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. నేను అలాంటి కోరికలు తీర్చనని
బాబా స్పష్టం చేశారు. అప్పుడు సమయం సాయంత్రం 5 గంటలైంది.
మెహెరాబాద్‌లో మండలి సమావేశ హాలు ఎదురుగుండా
స్థానిక ఆరంగాం గ్రామస్థులు పెద్దలు, పిన్నలు, స్త్రీలు పెద్ద ఎత్తున
బాబా దర్శనార్థం వచ్చి ఉన్నారు.
ఆ రోజు గోధూళి వేళ ధుని వెలిగించే రోజు.

కాబట్టి ధుని వెలిగించే ప్రాంతంలో పెద్ద ఎత్తున జనం గుమిగూడి ఉన్నారు.
కొందరు భజనలు, కీర్తనలు ఆలాపిస్తున్నారు.
వారందరి కోసం బాబా తన సహవాస్ కార్యక్రమాన్ని ఆనాటికి ముగించి బయటకి వచ్చారు. ప్రేమికులు బాబాకు పూల దండలు వేశారు.
కొబ్బరి కాయలు కొట్టారు. ధూపదీప నైవేద్యాలు అర్పించారు.
బాబా కూడా సంతోషంగా వారితో కలిసి కొద్దిసేపు డోలక్ వాయించారు.
వారందరితో కలిసి ఆరంగాంవాసిగా వారిలో ఒకరిగా మమేకమయ్యారు.
సాయంత్రం 5.40 నిముషాలకు బాబా ధుని ప్రాంగణంలో కూర్చున్నారు.
మండలి సభ్యుడైన ఏరుచ్ ప్రతి ఒక్కరి చేతికి నేతిలో ముంచిన ఒక గంధపు చెక్క ముక్కని ఇచ్చాడు. బాబాను ఆలింగనం చేసుకుని ప్రతి ఒక్కరూ ఆ గంధపు ముక్కని ధునిలో వేశారు. మీ కోరికలనే గంధపు ముక్కని ఆ అగ్నిలో వేసి, బూడిదైనట్లు మీలోని నిమ్నమైన కోరికలను నిర్మూలించుకోమన్నారు.
సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అవతార్ మెహెర్‌బాబాకి జై అనే నినాదాల నడుమ ఏరుచ్ కారు డ్రైవ్ చేస్తుండగా
బాబా కూర్చున్న కారు మెహెరాజాద్ వైపు ప్రయాణించింది.
ఆ మాదిరిగా మెహెరాబాద్‌లో ఏర్పాటుచేసిన వారం రోజుల తెలుగు సహవాస్ కార్యక్రమం తొలిరోజు ముగిసింది. వచ్చే సంచికలో రెండవ రోజు సహవాస్‌లలో (ఆదివారం, నవంబరు 13, 1955) జరిగిన విశేషాలను సవివరంగా తెలుసుకుందాం.

## మెహెర్ ప్రభువుకు హృదయాంజలి -9




శ్రీమతి శివ నాగేశ్వరీ ప్రసాద్, హైదరాబాద్ ప్రచురించిన చిన్న పాటల పుస్తకం **'మెహెర్ ప్రభువుకు హృదయాంజలి -9'** ఇటీవల జూబ్లీ సెంటర్ వార్షికోత్సవ కార్యక్రమంలో నవంబరు 9న లాంఛనంగా ఆవిష్కరించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా శ్రీమతి శివనాగేశ్వరి క్రమం తప్పకుండా అవతారుని సందేశాలపై చక్కని పాటలు రాసి ప్రచురిస్తున్నారు. ఈ పుస్తకాలు అమ్ముడుపోగా వచ్చిన నగదును జూబ్లి బాబా సెంటర్ నిర్వహణకు అందజేస్తున్నారు. చక్కని భావజాలంతో రచించిన ఈ పాటల పుస్తకాలు కావల్సినవారు రచయితను (9440443049) సంప్రదించగలరు.

# చీపురుపల్లిలో బాబా రజతోత్సవ వేడుకలు

చీపురుపల్లి బాబా సెంటర్ రజతోత్సవ వేడుకలు 2014 నవంబరు 2న ఘనంగా జరుపుకున్నట్లు శ్రీ పెద్ది మహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ శ్రీధర్ కేల్కర్, చైర్మన్, బాబా ట్రస్టు, శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ డి. బాలక్రిష్ణ మెహెర్, ఢిల్లీ, శ్రీ సి. వై. చింతామణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# YouTube

మెహెర్‌బాబా సహవాస్ కార్యక్రమాలు రాష్ట్రంలో పలుచోట్ల ఎంతో వైభవంగా ప్రతి నెలా జరుగుతున్నాయి. ఆయా కార్యక్రమాలకు హాజరుకాలేకపోయిన వారి సౌలభ్యం కోసం శ్రీ సుధాకర్, మచిలీపట్నం **YouTube** లో ఆయా కార్యక్రమాలను అప్‌లోడ్ చేస్తున్నారు. మీకు వీలుచిక్కినప్పుడు **యూట్యూబ్‌లో** బాబా సహవాస్‌లను వీక్షించమని శ్రీ సుధాకర్ కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 9848769498, 9030833930 సంప్రదించగలరు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్,**
**వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

*(గత సంచిక తరువాయి)*

బాబావారు ధులియా నుండి మెహెరాబాద్‌కి బయలుదేరారు.
ఈవాళో రేపో అనుకొంటున్న సమయంలో నాసిక్ నుండి కబురు వచ్చింది.
ఖైఖుస్రూ మాసాని ఆయన బంధువులు వదిలిపెట్టలేదుట.
బొంబాయిలో బందీని చేశారుట. ఎందుకు అంటే, ఖైఖుస్రూ గారు బాబా భక్తుడు.
బాబా అంటే వాళ్ళకి గిట్టదు. బాబావారి పేరు వినగానే అగ్గిగుగ్గిలం అవుతారు.
అందువల్ల ఖైఖుస్రూ గారు బాబా పంచన చేరారనీ, సూనా, ఖుర్షేద్ కూడా
ఆయన దారే పట్టారని వినగానే, కుతకుత వుడికిపోయారు.
మాయలోడి వల్లో పడ్తే పడ్డారుకానీ, ఖుర్షేద్ తన యావదాస్తిని ఆ మాయలమారికే
ధారపోస్తే? అమ్మో! అలా చేస్తే? అంతే, ఖైఖుస్రూని ఎత్తుకుపోయి బంధించారు.
నీ ఆస్తి రాసి ఇమ్మని నిర్భందిస్తున్నారు.
ఇదీ నాసిక్ నుండి వచ్చిన భోగట్టా.
అయ్యో! ఎంత కష్టం వచ్చింది ఖైఖుస్రూకి అని అందరూ బాధపడ్డారు.
బాబావారు అదేమాట అన్నారు. పరిస్థితి కొంచెం విషమంగా వుంది.
ఏం జరుగబోతుంది అంటారా?
ఏది ఎలా జరగాలో అంతే జరుగుతుంది అన్నారు.
ఏది ఏమయినా, చింత లేదన్నారను తమకి.
బాబావారు అలా ఎందుకు అన్నారో అర్థం కాలేదు మండలివారికి.
ఇదేమి చోద్యం.
తన మనిషిని ఎత్తుకుపోయి, ఆస్తి పాస్తులు బలవంతాన తమ పేర వ్రాయించుకొంటుంటే,
బాబావారు కలుగజేసుకొని తన భక్తుడిని కాపాడాలి,
అంతేకాని ఏమయినా నాకు చింతలేదంటారేమిటి?
వింతగా వుందీ బాబావారి ధోరణి అనుకొన్నారు కొందరు.
అక్కడ బొంబాయిలో మాత్రం పరిస్థితి విషమించిన మాట మాత్రం నిజం.
చుట్టాలు పెట్టే బాధలు తట్టుకోలేక ఖైఖుస్రూ మాసా నన్ను వదిలేయండి,



మీరు అడిగినట్లే నా ఆస్తి వ్రాసిస్తాను మీకు అన్నాడు. ఈ మాట ఎప్పుడు అంటాడా అని ఎదురు చూస్తున్న ఆ చుట్టాలు వెంటనే లాయరుని పిలిపించారు. దస్తావేజు తయారు చేయించారు. మన మిత్రుడు దస్కత్తు చేశాడు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టాడు. బాబా నామస్మరణ చేస్తూ, ఆనందంగా ఆస్తిని బంధువులకు దానం చేశాడు. హమ్మయ్య! అని ఊపిరి పీల్చుకున్నారు వాళ్ళు. మన మిత్రుడుని ఇంటికి వెళ్ళవచ్చు నువ్వింక అన్నారు. ''మహద్భాగ్యం'' అన్నాడు ఖైఖుస్రూ! అస్తి పోతేనేం పోనీ, ఏం చేసుకొంటాము. నవయుగ పురుషుడిని సేవించి తరించే భాగ్యం దొరికింది. అదే పదివేలు. మూర్ఖులు వాళ్ళకి ఏం తెలుసు. నేనెంత అదృష్టవంతుడిని అనుకొన్నాడు. ఈ భవిష్యవాణి పరంధాముడికి తెలుసు కాబట్టి, ఏది ఏమయినా నాకు చింత లేదన్నారు.

దేవ దేవుడి భాష అర్థం కాదు మనకి. అందుకనే బాబావారి ఉవాచని అలనాటి కొందరు తప్పుపట్టారు. ఖైఖుస్రూ తిరిగి వచ్చాక లెంపలు వేసుకున్నారు. ప్రభువు మాటని అర్థం చేసుకోక

ఏదో అనుకొన్నాము. తప్పయిపోయింది. దేవ దేవా మళ్ళీ ఇలా ఎప్పుడూ చేయము అంటూ మరోసారి లెంపలు వేసుకున్నారు. అడుసు తొక్కనేల, కాలు కడగనేల అన్నది సామెత. ప్రభువు మాటని వినకపోవడం, విన్నా సరిగా నడుచుకోకపోవడం, అయ్యో పొరపాటు చేశాము, క్షమించు ప్రభు అంటూ తల్లడిల్లి పోవడం మనకి మామూలే. మరి మండలివారు ఇలానే చేశారు.
అందరికీ ఆదర్శప్రాయులయ్యారో మున్ముందు మనకి తెలుస్తుంది.
కొంచెం ఓపిక పట్టాలని ఆ వివరం కోసం ఒక్కటి మాత్రం స్పష్టం.
భగవంతుడు ఎంతటి కృపామయుడో అంతటి నిర్దయుడు కూడా.
ఒ ప్రక్క కృప, కారుణ్యం చూపిస్తూనే మరో ప్రక్క కష్టాలని సృష్టిస్తుంటాడు.
ఒక్క మాటలో చెప్పాలంటే ఇదొక ఆట పరమాత్ముడికి.
భక్తుడిని వుక్కిరి బిక్కిరి చేయడానికే, సాన పట్టడానికే చేస్తుండవచ్చు ఇలా!
ఇహ మళ్ళీ కథలోకి వస్తే, ఔరంగాబాద్‌కి వెడదాము అన్నారు.
బాబా ఆగష్టు 23వ తేది భేషుగ్గా వుందన్నారు. ప్రయాణానికి సరేనన్నారు.
అందరూ ధులియావాసులు బాబావారి దర్శనం మరోసారి చేసుకున్నారు.
బాబావారు బస్సు ఎక్కుతుంటే, కాలేమామకి గుండె పిండేసినట్లయింది.
మళ్ళీ ఎప్పుడు చూస్తానో బాబావారిని అనుకొంటుంటే,
దు:ఖం ముంచుకు వచ్చింది. ఆయన కుటుంబ సభ్యుల పరిస్థితి యింతే.
అయో! బాబావారు ఇంకా రెండు మూడు రోజులు ఉంటే బాగుండును అనుకున్నారు.
గడియారం మూడు కొటుతుంటే, బాబావారి బస్సు కదిలింది.
ఔరంగాబాద్ దారి పట్టింది. కొంచెం దూరం వెళ్ళాక, ఔరంగాబాద్ కేసి వద్దు.
మాలేగావ్ వైపు బండిని పోనీ అన్నారు బాబా.
చిత్తం బాబా అంటూ పాద్రీ బస్సుని మాలేగావ్‌కి తీసుకువెళ్ళాడు.
ఆ ఊళ్ళోకి అడుగు పెట్టగానే బువాసాహెబ్ అరచినంత పనిచేశాడు.
ఇదేమి దిక్కుమాలిన ప్రయాణం,
ఇక్కడ నుంచి ఇంకెక్కడికి అన్నాడు. అతగాని మాటల్లో అసహనం కనిపించింది.
అర్థం పర్థం లేని ప్రయాణాలు ఎవరి కోసం!
ఎందు కోసం అన్న భావన వినిపించింది. బువాసాహెబ్ ధోరణి బాబావారికి నచ్చలేదు.
ఈవాళ్టితో మన బువాసాహెబ్ పని గోవింద అనుకొన్నారు అందరూ.
వీరి అంచనాలకి తగ్గట్టు కొంచెం కటువుగానే వున్నాయి బాబావారి మాటలు.
ఎక్కడికి వెడుతున్నామని ఎందుకు అడిగావు అని నిలదీశారు.
ఔరంగాబాద్‌కి వెళ్ళాలని వుందని చాలా రోజులుగా చెప్తున్నా కదా అన్నారు.
నువ్వు ప్రశ్నించిన తీరు చూస్తుంటే ఏమనిపిస్తోందో తెలుసా,

నేనో మూర్ఖుడిని అందుకే ఇటూ అటూ ఊరికే తిరుగుతున్నా ననుకొంటున్నావు.
సరే! నువ్వే చెప్పు! ఎక్కడికి వెళ్ళాలి! మెహెరాబాద్‌కా! నాసిక్‌కా! పంచగనికా!
ఎక్కడికి వెడదామంటావు? చెప్పు! అన్నారు ఘర్జించినట్లు.
అందరూ వణికిపోయారు! బాబోయ్!
ప్రభువుకి కోపం వచ్చింది మన మూర్ఖుడి పేరు చెప్పి
ఈ గండం గడిచేది ఎట్లా అని భయపడ్డారు.
ఇదేమీ పట్టించుకోలేదు సరికదా బాబావారు ఓ బాంబుని పేల్చారు!
మెహెరాబాద్‌కి వెళ్ళాలి ఇక్కడి నుండి అని అనుకొంటున్న వాళ్ళు
మూటా ముల్లె సర్దుకోండి మీ ఇళ్ళకి వెళ్ళండి!
వూ! తక్షణమే! కదలండి! అన్నారు.
అక్షర ఫలకంపై బాబా వారి వేళ్ళు కదులుతుంటే,
మండలివారికి గుండె గుభేలుమంది.
మన తలరాత ఇలా అయిందేమని దిగులు పట్టుకొంది.
బువాసాహెబ్‌గారికి ఏమీ పాలుపోలేదు.
పొరపాటయింది.
క్షమించమని వేడుకొందము అనుకొన్నాడు.
అయినా నేనేమి తప్పు అన్నాను కనక క్షమాపణ అడగాలి.
ఔరంగాబాద్ బయలుదేరి మాలేగావ్ వస్తే రావచ్చుకానీ,
నేను మాత్రం అడగకూడదా, ఆ మాత్రం స్వేచ్ఛ నాకు లేదా!
ఇంత కాలం ప్రభువు సేవ చేస్తే నాకు దక్కె వరమిదా?
మనస్సులో బాధ వెళ్ళగ్రక్కుకోవాలనుకున్నాడు.
పెదవి విప్పాడు. ఏదో అనబోతూ కూడా,
ఇంకేమి విపత్తు కోరి తెచ్చుకుంటారో అని మండలివారు భయపడ్డారు.
ఏదో చెప్పాలని నోరు తెరిచిన మన మిత్రుడి నోట మాట రాలేదు.
గురువాజ్ఞని శిరసా వహించడమే శిష్యుని విధి అన్న ప్రథమ సూక్తి గుర్తుకు వచ్చింది.
బాబావారి కేసి ఓసారి చూసి, తన పెట్టె, బెడ్డింగ్ బస్సుపై నించి దింపించాడు.
ఇహ మిగిలింది ఏముంది? బస్సు దిగి తన దారి పట్టడమే!
ఎంత కష్టం సృష్టించావయ్యా, కరుణామూర్తీ నాకు అనుకొంటూ
బస్సు దిగబోయాడు బువాసాహెబ్.
అతని మూగ వేదన ప్రభువుకు తెలీయకపోతే కదా!
ఇందాక చెప్పినట్టు ప్రభువు ఎంత నిర్దయుడో అంతటి దయామయుడు.
సృష్టికర్తకి దయ, నిర్ధయ, బొమ్మ – బొరుసు వంటివి.

దయ చూపిస్తూనే నిర్ధయని ప్రదర్శిస్తాడు.
నిర్ధయతో కుమిలిపోతుంటే, కరుణ చూపించి లాలిస్తాడు.
జగన్నాటకుడికి ఇదొక వినోదం.
ఇది ఇప్పటి అలవాటా! సృష్టి ఆది నుంచీ ఇంతే.
బువాసాహెబ్‌గారి సంగతి తీసుకోండి.
ప్రభువు నిర్ధయకు గురయిన ఈ ప్రేమికుడు ఖిన్నుడై, తలదించుకొని,
భారంగా అడుగులు వేస్తూ, బస్సు దిగబోతుంటే ఏమయిందో తెలుసా?
ప్రభువు నుంచి కబురు వచ్చింది. యుగావతారుడు రమ్మని పిలుస్తున్నారు.
వెంటనే వెనక్కి రమ్మని చెప్పారు. ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు బువాసాహెబ్.
ప్రభువు కూర్చున్న చోటుకి వచ్చాడు. వినమ్రంగా నిలబడ్డాడు.
తల పైకెత్తి ప్రభువుకేసి తేరిపారా చూడాలి అని మనస్సు పీకుతోంది
కాని ధైర్యం చేయలేకపోయాడు. తల దించి బుద్ధిమంతుడైన బాలుడిలా
చేతులు కట్టుకుని నిలుచున్నాడు. బాబావారి మాటలు ఊరట కలిగించాయి.
కళ్ళు తెరిపించాయి. అతనినే కాదు, తోటివారి అందరికీ కూడా.
ఇంతకి బాబావారు ఏమని శెలవిచ్చారని కదా మీ ప్రశ్న పాఠకమహాశయా!
అయితే వినండి. నీకు నా పనులు అర్థం కావన్నారు.
ఒక ప్లాను వేస్తాను. అర్ధంతరంగా అపుతాను, మార్చేస్తాను.
ఒకసారా, రెండు సార్లా! ఎన్నోసార్లు మార్పులు చేర్పులు చేస్తాను.
ఎందుకు చేస్తాను అలా అదొక చిదంబర రహస్యం.
నీ బుర్రకు అందదు.
కాబట్టి నువ్వు ఓ పని చేయి అన్నారు.
ఏ పని పురమాయిస్తారో అని మండలివారు ఆత్రుతగా ఎదురు చూశారు.
బువాసాహెబ్ కూడా చెవులు రిక్కించి నిలబడ్డాడు.
నువ్వు చేయవల్సింది ఏమిటి అంటే,
నన్ను అంటిపెట్టుకుని వుండు సహనంతో ఆటు పోటులు తట్టుకో.
నేనేం చేస్తున్నానో నాకు తెలుసు. ఆ చింత నీకు వద్దు అన్నారు బాబా.
హమ్మయ్య! గాలి వాన వెలిసింది అనుకొన్నారు అందరూ.
అలనాటి రామావతార కాలంలో లాగా, బాబావారు తన మాటల బాణాలతో
ప్రేమ కవాటాలు తెరుస్తారు. బాబావారి బాణాలు అహంకారపు తెరలను ఛేదిస్తాయి.
హృదయంలోకి చొచ్చుకుపోతాయి. గుండెలోతుని తట్టి లేపుతాయి.
ఈ అదృష్టం అందరికీ దొరకదు. బువాసాహెబ్ వంటి అదృష్టవంతులకి తప్ప!

**–సశేషం**

## ప్రప్రథమ పాశ్చాత్య స్త్రీ మండలి సభ్యురాలు

# కిట్టీ దేవి



**కిట్టీ దేవి** –1931లో మెహెర్‌బాబాను తొలిసారిగా దర్శించుకుంది. ఆమె తన ఇలవేల్పును అవతారునిలో దర్శించకుంది. ఆ దరిమలా, ఆమె బాబా సేవకే అంకితమైంది. మెహెర్‌బాబా తొలిసారిగా 1931లో ఇంగ్లాండు పర్యటనలో భాగంగా లండన్ వెళ్ళారు. ఆనాడు మెహెర్‌బాబా, ఆయన మండలి సభ్యులకు లండన్ రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలికిన పలువురిలో కిట్టీ దేవి కూడా వున్నారు. అంతేకాదు, ఆనాడు బాబా, ఆయన మండలి సభ్యులు కిట్టీ దేవి ఇంట్లోనే మూడు రోజులపాటు బస చేశారు. మెహెర్‌బాబా ఇంగ్లాండు, యూరోపు, అమెరికా, చైనా, ఫ్రాన్స్, తదితర దేశాలలో 13 సార్లు పర్యటించారు. ఆ పర్యటనలన్నింటిల్లో కిట్టీ దేవి బాబా, ఆయన మండలి బృందంతో కలిసి పర్యటించింది.

1936 నవంబరులో పలువురు పాశ్యాత్య బాబా ప్రేమిక బృందంతో కలిసి మెహెరాబాబా సమక్షంలోకి వచ్చిన కిట్టీ దేవి 1952 దాకా బాబావారి బాబా స్త్రీ మండలి సభ్యులలో ఒకరిగా మెహెరాబాద్, మెహెరాజాద్‌లలోనే వుండింది. 1938–39లో బాబావారు జరిపిన బ్లూ బస్ యాత్రలో ఆమె పాల్గొనింది. 1952లో మెహెరాబాబా అమెరికాలో వున్న మిర్టిల్ బీచ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆనాడు బాబాతోపాటు బొంబాయి నుండి అమెరికా వెళ్ళిన కిట్టీ దేవి తిరిగి మెహెరాబాద్‌కు రాలేదు. బాబా ఆదేశాల మేరకు మిర్టిల్ బీచ్ సెంటర్‌ను నిర్వహణలో భాగంగా ఎలిజెబెత్ పాటర్‌సన్, నోరినా మాచ్‌బెలీలకు సహాయంగా వుండిపోయింది. మిర్టిల్ బీచ్ సెంటర్ నిర్వహణలో సంపూర్ణంగా అంకితమైన కిట్టీ, తన తుదిశ్వాస దాకా అక్కడే గడిపింది. నిండు నూరేళ్ళు జీవితంలో నిరంతరం అవతారుని నామస్మరణ, సేవలో గడిపిన కిట్టీ దేవి 1991లో శాశ్వతంగా అవతారునిలో ఐక్యమయ్యింది. ఆమె అస్థికలను మెహెరాబాద్‌లో బాబా సమాధి ప్రాంగణంలో మెహెరామాయి సమాధి చెంత నిక్షిప్తం చేశారు. అవతారుని సమక్షంలో సుమారు 50 సంవత్సరాలు, అంటే అర్ధశతాబ్ద కాలంపైగా విధేయత, ప్రేమతో గడిపిన కిట్టీ జీవితం నేటి తరం ప్రేమికులందరికీ ఎంతో ఆదర్శం. కిట్టీ దేవి అవతారుని సమక్షంలో గడిపిన

ఆ మధుర క్షణాలను నేటి తరం కోసం

**Love Alone Prevails. A Story of life wih Meher Baba**

పేరిట ఆమె 1981లో గ్రంధస్తం చేశారు. ఈ అపురూప, అరుదైన గ్రంధంలో ఆమె పేర్కొన్న ప్రతి అక్షరం ఎంతో ఆసక్తికరంగా వుంటుంది. వీలు చిక్కితే ఒకసారి తప్పక చదివే ప్రయత్నం చేయండి. కాగా, ఈ గ్రంధంలో ఆమె చెప్పిన అనేక ఆసక్తికర విషయాలను పెద్ద కొండను అద్దంలో చూపించినట్లు, సంక్షిప్తంగా, సమగ్రంగా ఇకపై ఆమె మాటల్లోనే అందించే చిన్న ప్రయత్నం ఈ శీర్షికలో మెహెర్‌బాబా పాఠకుల కోసం ప్రత్యేకంగా చేస్తున్నాం. దయచేసి పరిశీలించండి!! స్పందించగలరు.

*****

తన ప్రేమికులనుకున్నవారందరినీ మెహెర్‌బాబా అనేక మార్గాలలో తన దరి చేర్చుకుంటాడు. ఇది నా అనుభవం. మేం మొత్తం 24 మందిమి. మమ్ములందర్నీ బాబా పంచగనికి తీసుకెళ్ళారు. అది ఎండాకాలం. మమ్ముల్ని పంచగనిలో వుంచి, ఓ నెలరోజులపాటు బాబా మస్తుల కార్యక్రమం కోసం వెళ్ళారు. బాబా అలా వెళ్తూ, ప్రతి ఆదివారం మౌనం పాటించమని ఆదేశించారు. ఆదివారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు బ్రెడ్, వెన్న – టీలతో ఒకమారు మాత్రమే భోజనం చేయమన్నారు. రెండో పూట ఉపవాసం ఉండమన్నారు. వంటపని వారికి సెలవు ఇవ్వమన్నారు. ఇంటి పనుల అజమాయిషీ నాకప్పగించారు. ఆ రోజున అందరికీ టీ, బ్రెడ్ ఇచ్చే పని నా వంతయ్యింది. ఐతే, మా వాళ్ళు రోజూ వట్టి బ్రెడ్ తినలేకపోతున్నామని మారాం చేశారు. నేను సరేనన్నాను. అలా వారడిగిన పదార్థాలు ఇచ్చి వాళ్ళని తృప్తి పరిచాను. నెల రోజుల తర్వాత తిరిగి వచ్చిన బాబా, ఒక సమావేశంలో అందరి సమక్షంలో నన్నుద్దేశించి, "కిట్టీ, నా ఆదేశాలు అమలు పరచడం కంటే, అందర్నీ సంతుష్ఠుల్ని చేయడానికే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బాబా అతి చిన్న విషయాల పట్ల కూడా ఎంతో శ్రద్ద చూపుతారనడానికి ఇదొక మచ్చు తునక.

## 1931-36 ప్రాంతంలో:

మెహెర్‌బాబా 1931 సెప్టెంబరులో లండన్‌కు వచ్చారు. విక్టోరియా రైల్వే స్టేషన్‌లో బాబాకు స్వాగతం పలికినవారిలో నేనూ వున్నాను. ఆనాడు మా తల్లి తండ్రులతో కల్సి బాబా మా ఇంట మూడ్రోజులున్నారు.

ఆ తర్వాత, స్థానిక బాబా ప్రేమికుడైన మెరిడిత్ స్టార్, డోవిన్‌షర్ అనే ప్రాంతంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బాబా హాజరయ్యారు. ఆ తర్వాత బాబా ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్స్, స్విడ్జర్‌లాండ్ తదితర ప్రదేశాలను సందర్శించారు. నాకూ బాబాతో పర్యటించే భాగ్యం దక్కింది.

1931 సెప్టెంబరులో బాబా లండన్ వచ్చినప్పుడు నేను తొలిసారిగా
బాబాను దర్శించుకున్నాననడం సబబుకాదు. ఎందుకంటే,
అంతక్రితమే, సుమారు ఆరు నెలల క్రితం నా ఆరోగ్యం బాగా లేదు.
డాక్టర్లు విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చారు. నా అన్నగారు
రోమైన్ రోలాండ్ అనే గ్రంథ రచయిత రాసిన స్వామి వివేకానందుడు,
రామకృష్ణ పరమహంసల జీవిత సంగ్రహ గ్రంథాలను చదవమని నాకిచ్చాడు.
భారతీయ ఫిలాసఫీ, ఆ మహనీయుల గురించి నాకు తొలిసారిగా పరిచయమైంది.
ఆ మహనీయుల చరిత్ర నన్ను ఆలోచింపచేసింది. ఆ తర్వాత బాబా ప్రేమికుడైన
మెరిడిత్‌స్టార్ ప్రచురిస్తున్న **'లైట్'** (LIGHT) అనే ఆధ్యాత్మిక మాస పత్రికను చదివాను.
ఆ తర్వాత మా అన్నతో కల్సి మెరిడిత్ స్టార్ నిర్వహిస్తున్న బాబా సెంటర్‌కి వెళ్ళాను.
అక్కడ బాబా గురించి తెలుసుకున్నాను. బాబా ఫోటోను తొలిసారిగా అక్కడే చూశాను.
బాబావారి చిత్రం నా మదిలో చెరగని ముద్రవేసింది. ఇది జరిగిన చాలా రోజులకి
అవతారుని దర్శన భాగ్యం లభించింది. ఆనాటి నుండీ మా జీవితంలో అవతారుడే
అధిక భాగం ఆక్రమించాడు. క్రమేపీ – మిగిలినవన్నీ అప్రస్తుతమయ్యాయి.
ఆ దరిమిలా బాబా రెండవ పర్యాయం ఇంగ్లాండు పర్యటనలో భాగంగా లండన్‌లోని
మా ఇంటికి వచ్చారు. భోజనం తినడం పూర్తయ్యాక నన్ను దగ్గరగా పిలిచి
ఒక ద్రాక్ష పండు నా చేతిలో పెట్టారు. తాను ధరించిన సాద్రా కున్న
చిన్న చిల్లుని చూపిస్తూ సూదీ దారంతో దాన్ని నన్ను కుట్టమన్నారు.
క్షణ కాలం నేను అవాక్కయ్యాను. కాళ్ళు వణికాయి. కొద్దిగా సిగ్గుపడ్డాను.
ఐనా విధేయతతో బాబా చెప్పిన పనిని పూర్తి చేశాను. ఇది చూసి, బాబాతో వచ్చిన
ప్రేమికులు బాబా సేవ చేసే భాగ్యం లభించిన నేనెంతో అదృష్టవంతురాలినని
కొనియాడారు. ఒక సందర్భంలో, **నేను నిన్ను ప్రేమించడం గొప్పనా? లేక ప్రేమ
గొప్పదా? నీకు నా ఎడల గల ప్రేమ ఉన్నతమా? అని బాబా నన్ను ప్రశ్నించారు.**
ఒక్క క్షణం ఆలోచించాను. ఆ సమయంలో సమాధానం చెప్పలేకపోయాను.
ఇన్నాళ్ళకి – ఆ మాటలకి అర్థం ఇప్పుడు తెలిసొస్తోంది.
హిమాలయ సానువుల్లో కళ్ళు మూసుకుని ధ్యానం చేసేవారికి కూడా ఈ దైవీ ప్రేమ
లభించదు. ఇది భగవంతుని కృప అన్నారు బాబా.

*****

లండన్‌లో బాబా మా ఇంట్లో వున్న ఓ రోజున
మా అమ్మతో – నీకేం కావాలని అడిగారు. ఆమె ఏం మాట్లాడలేకపోయింది.
ఐనప్పటికీ, ఓ మాటగా – 80 సంవత్సరాలు దాటిన వృద్ధుల కోసం ఒక వృద్ధాశ్రమం
నిర్వహిస్తున్నాం. నీకు తగినంత టైం లేదు. ఆ ఆశ్రమం మీరు సందర్శిస్తే బాగుంటుందని

బాబాతో అన్నది. బాబా వెంటనే తన కార్యదర్శి, ఛాంజీని పిలిచి, మా అమ్మతో కలిసి ఆ ఆశ్రమం సందర్శించి వచ్చారు. అలా తిరిగి వచ్చాక –

**నిన్ను – నీ ప్రేమను ఎలా అర్థం చేసుకోవాలని? మా అమ్మ బాబాని అడిగింది.**

నీవు ప్రార్థన చేసే ముందు నీ కళ్ళెదుట నా ఫోటో వుంచుకోమన్నారు బాబా.

ఏసు చిత్ర పటం నా దగ్గర ఎప్పుడూ వుంటుందన్నది – మా అమ్మ.

అలాగా! ప్రార్థనా సమయంలో ఏసు ఫోటోకేసి చూస్తూ వుండు.

అది చాలన్నారు బాబా!!

బేధం ఏమీ లేదన్నారు.

1931 తర్వాత వరుసగా ఐదేళ్ళలో తొమ్మిది సార్లు బాబా విదేశీ పర్యటన చేశారు. అలా వచ్చిన ప్రతిసారీ ఓ వారం రోజులు, పది రోజులు లేదా నెల రోజులపాటు బాబాను దర్శించుకున్నాం. 1933లో బాబా మమ్మల్ని ఇండియాకి పిలిచారు. అప్పుడు మేం బాబా సమక్షంలో వరుసగా 3 వారాలు వున్నాం.

1936లో బాబా మమ్మల్ని తిరిగి ఇండియాకి పిలిచారు.

అప్పుడు మాత్రం సుమారు ఐదు సంవత్సరాలు బాబాతోపాటు నాసిక్, మెహెరాబాద్, అహమ్మద్‌నగర్‌లలో వున్నాం. ఈ సమయంలో బాబా మాకు ఎంతటి ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చారంటే, ఆయన ఆదేశిస్తే మా సర్వస్వం బాబా పాదాల చెంత వుంచి విధేయతతో అంకితమయ్యేలా తయ్యారయ్యాం!!

1933లో తొలిసారిగా ఇండియాకి వచ్చాం. ఆ సమయంలో మాలో కొందరి తల్లితండ్రులు, బంధువులు మా ప్రయాణాన్ని అంగీకరించలేదు. వారు ఇష్టపడలేదు. కానీ అవతారుని సమక్షంలో వుండేందుకు మేం వాటిని లెఖ్క చేయకపోవడం నేడు మా అదృష్టంగా భావిస్తున్నాను.

1933లో, మా తొలి పర్యటనలో మేం ఆరు నెలలు ఉండాలని వచ్చాం. కానీ మూడు వారాలకే తిరుగు ప్రయాణమయ్యాం.

ఆ సమయంలో బాబా మాకు నిండు పున్నమి రోజున తాజ్‌మహాల్ చూపించారు. ఏసు ప్రభువు సమాధి అయిన హర్వాన్ – శ్రీనగర్ సమీప ప్రాంతానికి తీసుకెళ్ళారు.

**1936 డిసెంబరు నుంచి 1937 జూలై దాకా...నేను** నాసిక్ ఆశ్రమంలో వున్నాను. నాతోపాటు 15 మంది ఇంగ్లీషు వాళ్ళు నాసిక్ ఆశ్రమంలో ఐదేళ్ళు ఉండేందుకు సిద్ధపడి వచ్చాం. ఆ భవనం పేరు **"నాసిక్ రిట్రీట్"**. ఇది రుస్తుం ఇరానీకి చెందినది. మెహెరాబాద్, మెహెరాజాద్ ఆశ్రమాలకు భిన్నంగా, పాశ్చాత్య బాబా ప్రేమికుల బస చేసేందుకు వీలుగా, సకల సదుపాయాలతో విశాలమైన 12 గదులతో ఎంతో సౌకర్యంగా **నాసిక్ రిట్రీట్** వుండింది. స్త్రీ – పురుష మండలి ప్రేమికులందరూ ఒకే భవన ప్రాంగణంలో వుండేందుకు వీలుగా గల ఏకైక అరుదైన

మెహెరుడి ఆశ్రమం – నాసిక్ రిట్రీట్. చాలా **లగ్జూరియస్** భవనమిది.
1936 డిసెంబరు 25న క్రిస్మస్ పండుగ రోజున ఇంగ్లాండు నుండి మేం ఆరుగురం నాసిక్ ఆశ్రమం చేరుకున్నాం. రెండు వారాల క్రితమే తొమ్మిది మంది అమెరికన్లు మాకంటే ముందుగా ఇక్కడి ఆశ్రమానికి వచ్చారు.
మంచి శాఖాహార భోజనం వడ్డించేవారు.
బాబావారి ఆశ్రమం నిరాడంబరతకు నిర్వచనం కదా. ఐతే., నాసిక్ ఆశ్రమంలో ఇంత సుఖవంతంగా ఎందుకు ఏర్పాటు చేశారు?
ఈ ప్రశ్నకు సమాధానం బాబానే ఇలా చెప్పారు.
ఈ సుఖాలు ఎందుకంటే మిమ్ముల్ని నేలపై పడుకోమంటే అది మీ దేహంపై, ఆపైన మీ మనస్సుపై ప్రభావం పడుతుంది.
దాంతో ఆధ్యాత్మిక శిక్షణ అందించడం కష్టమౌతుంది.
మీ సుఖాలను క్రమేణా తగ్గిస్తానన్నారు బాబా.
నాసిక్ ఆశ్రమాన్ని కేవలం ఏడు నెలలు మాత్రమే నిర్వహించారు. ఈ సమయంలో బాబా ఎన్నో ఆధ్యాత్మిక మర్మాలు మాకు తెలియజేశారు.
బాబా చెప్పే ప్రసంగాలను మేం రాసుకుని, వాటిని టైపు చేసి, అందరికీ పంపిణీ చేసేందుకు కూడా బాబా అనుమతించారు.
మెహెరాబాద్ ఆశ్రమంలో ఈ మాదిరిగా జరగలేదు.
ఎప్పుడైనా దురదృష్టవశాత్తూ ఏదైనా జరగరానిది జరిగితే దిగులుపడరాదన్నారు బాబా. ఈ కష్టాలు ఆధ్యాత్మిక ప్రగతికి సోపానాలుగా భావించమన్నారు.
ఎవరిపైనా కోపం వద్దన్నారు. మిమ్ముల్ని ద్వేషించే వారిని కూడా ప్రేమించమన్నారు.
కొన్ని సందర్భాలలో బాబా మాతో ఒంటరిగా వ్యక్తిగతంగా కూడా కలిసి అనేక ఆధ్యాత్మిక విషయాలు వెల్లడించారు. నిత్య జీవన విధానంలో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి అనేక ఉదాహరణలతో వివరంగా చెప్పారు.
బాబా నాసిక్ ఆశ్రమంతోపాటు మెహెరాబాద్, రాహూరీలలో నిర్వహిస్తున్న మస్తుల ఆశ్రమానికి కూడా వెళ్ళి వస్తుండేవారు.
బాబా అలా మాకు దూరంగా వెళ్ళినప్పుడు చాలా పనిని – హోం వర్కు – ఒప్పగించి వెళ్ళేవారు. ఈ నాసిక్ ఆశ్రమంలో వుండగానే
**మెహెర్‌బాబా – మాస పత్రికను ప్రారంభించాలని –**
ఐదు సంవత్సరాలపాటు దాన్ని ప్రచురించాలని బాబా అన్నారు.
ఐతే, మేం నాసిక్‌లో కేవలం ఏడు నెలలు మాత్రమే ఉండటం వల్ల వెంటనే అది సాధ్యం కాలేదు. కానీ, 1938లో మేం తిరిగి మెహెరాబాద్ కొండపై వుండే రోజుల్లో మళ్ళీ పత్రిక విషయం చర్చకు వచ్చింది.

**ది మెహెర్‌బాబా జర్నల్ (The Meher Baba Journal)** అని
ఆ పత్రికకు పేరు పెట్టారు. 1938-42 దాకా ఆ పత్రికను నిర్వహించారు.
నాసిక్ ఆశ్రమంలో వుండగా మా దిన చర్య ఉదయం 6.30 నుండి మొదలయ్యేది.
బాబా ఆదేశాల మేరకు ప్రతి రోజూ డైరీ రాసేవాళ్ళం.
ఆ రాసిన దాన్ని బాబా ఆశ్రమానికి వచ్చినప్పుడు చూపించాలి.
నోరినా మాచబెల్లీ నాసిక్ ఆశ్రమాన్ని శుభ్రంగా ఉంచేది.
అది ఆమెకు అప్పగించిన బాధ్యత.
నేను ఆమెకు సహాయపడేదాన్ని. రోజు మొత్తం చాలా బిజీగా వుండేవాళ్ళం.
క్షణం తీరిక లేకుండా ఉండేవాళ్ళం.
మా పనులు ఎలా నిర్వహించాలో బాబా వివరిస్తూ ఇలా అన్నారు.
**"మీరు ఏపని ఏస్తున్నా అది పాటలు పాడటం కానీయండి,
భజనలు, డాన్సు చేస్తున్నా, మీరు నాపై ధ్యానం చేసేటప్పుడు ఏ మాదిరి ఏకాగ్రతతో వుంటారో అదే మాదిరి మీరు చేసే ప్రతి పనిలోనూ ఏకాగ్రత చూపించాలనేవారు".**
కొందరు ఆటలు ఇష్టపడతారు.
మరికొందరు ఏదో ఒక పనిలో నిమగ్నమవ్వాలనుకుంటారు.
అది ఏపని ఐనప్పటికీ ఏకాగ్రత ప్రధానం. ఇదే వేదాంతం!!
క్రిస్టియన్ ఫిలాసఫీ కూడా ఇదే చెబుతుంది. ఇది చాలా సులభం.
అదే సమయంలో చాలా కష్టం కూడా. మీకు మీరుగా అన్నీ మరచిపోయి నాపై దృష్టి సారించండి అని బాబా అన్నారు. ప్రతి పనిలో బాబాను తలుచుకోండి!!
నిరంతర నామ జపం, నిస్వార్ధ సేవ ఈ రెండు మిమ్మల్ని ఈ ప్రాపంచిక ఆకర్షణల నుండి దూరంగా వుంచుతాయని, ఆధ్యాత్మికత వైపు మీ దృష్టి సారించేందుకు దోహదపడతాయని బాబా అన్నారు.
మేం నాసిక్ ఆశ్రమంలో ఉండే రోజుల్లో మాలో మాకు కొన్ని మనస్పర్ధలుండేవి.
అవి బాబా దృష్టికి కూడా వెళ్ళాయి. మీరిక్కడ ఐదు సంవత్సరాలు ఉండాలి.
నా కార్యక్రమంలో మీరు సహాయపడాలనుకుంటే మీలో మీరు తగువలాడుకోకూడదు.
అందరూ స్నేహంగా ఉండాలి. మీరు అలా వుండలేని పక్షంలో మీ దేశానికి తిరిగి వెళ్ళిపోండి అని బాబా కఠినంగానే హెచ్చరించారు.
నా కార్యక్రమం ఇంకా ప్రారంభం కాలేదు. మీకు గడ్డు రోజులు ముందున్నాయని బాబా హెచ్చరించారు. నేనిక్కడ బాబా కోసం వుంటున్నానని, బాబా నన్నిక్కడ ఇలా వుంచారని ఆనందంగా వుండండి. మీ మధ్య ఎలాంటి మనస్పర్ధలు, పొరపొచ్చాలకు తావివ్వరాదన్నారు. నాసిక్‌లో వుండగా ఓ రోజున బాబా మమ్మలందర్నీ
గోదావరి నది జన్మస్థలం, త్రియంబకం, నాసిక్‌లోచూడవల్సిన ప్రాంతాలకు తీసుకెళ్ళారు.

ఆ తర్వాత, 1940 ప్రాంతంలో బాబా మమ్మల్ని ఢిల్లీ, ఆగ్రా, సారనాథ్, వారణాసి, సిలోన్‌లలో గల ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలు, దేవాలయాలు తీసుకెళ్ళారు.
ఆ రోజుల్లో సాధారణ ప్రజానీకానికి బాబా దర్శనం ఇచ్చేందుకు ఇష్టపడేవారు కాదు.
నాసిక్, అహ్మద్‌నగర్, పూణేలలో బాబా పర్యటిస్తుంటే స్థానికులు గుర్తుపట్టేవారు.
ఆయన పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించేవారు.
ఆయన చుట్టు గుమ్మిగూడేవారు. ఇదంతా బాబా ఇష్టపడేవారు కాదు.
అందుకోసం నల్ల కళ్ళద్దాలు పెట్టుకుని, మెడచుట్టూ స్కార్ఫ్ చుట్టుకుని,
ప్రజలు తనని గుర్తుపట్టకుండా వుండేలా దుస్తులు ధరించేవారు.
నాసిక్ ఆశ్రమం రోజుల్లో ఉదయం 10 గంటలప్పుడు ఆ వాతావరణంలో వేడిని తట్టుకోలేకపోయేవాళ్ళం. అందుకని నాసిక్ నుండి మెహెరాబాద్‌కు వెళ్ళాల్సివస్తే రాత్రి 2 గంటలకు బయల్దేరేవాళ్ళం. అలా బయల్దేరితే, ఆ మర్నాడు ఉదయం 7 కల్లా మెహెరాబాద్ చేరుకునేవాళ్ళం. రాత్రి పూట ప్రయాణం చల్లగా ఉంటుందని, మా కోసం బాబా ఈ ఏర్పాటు చేశారు. హ్యాపీవ్యాలీ లాంటి ప్రదేశాలకు బాబా మమల్ని పిక్నిక్ తీసుకెళ్ళారు. ఆ మధురక్షణాలు మర్చిపోలేనివి.
ఆ రోజుల్లో ఇంగ్లాండు – అమెరికాల నుండి అనేక వయస్సులు, వివిధ వృత్తుల్లోనివారు, భిన్న ఆలోచనలు, మనస్తత్వాలవాళ్ళం బాబా సన్నిధిలో గడిపాం.
మా అందరి లక్ష్యం ఒక్కటే. అదే అవతారుని ప్రేమ.
**మీ గురించి తక్కువగా ఆలోచించండి.**
**బాబా గురించి ఎక్కువగా స్మరించండి – అన్నది బాబావారి ఉవాచ.**
**'నేను'** అనే అహంకారం మీలో నుంచి తొలగించుకుంటే,
బాబా మీ హృదయంలో పదిలంగా ఉంటాడని బాబా సందేశంలో చెప్పేవారు.
ప్రేమ – విధేయతల గురించి బాబా ఎన్నో ఉదాహరణలతో మాకు శిక్షణ ఇచ్చారు.
ఇలా ఎన్ని చెబుతున్నప్పటికీ, మాలో మార్పు కనపబడకపోయేసరికి
కఠిన పద్ధతుల్లో చివరకు దగ్గర కూర్చోపెట్టుకుని, చీవాట్లు పెట్టి, మనస్సు రోదించేలా చేసి – అక్షర ఫలకంపై **– మీలోని కోర్కెలు నశించడానికి ప్రయత్నించండి.**
**ఇదే సరైన సమయం. కోరికలు లేని ప్రశాంత జీవనం గడపాలి.**
**ఇది ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని పలుసార్లు బాబా గుర్తుచేశారు**
మేం నాసిక్‌లో వుండిన రోజుల్లో రెండు ప్రధాన ఘట్టాలు నన్నెంతో ఆకట్టుకున్నాయి.
1) **1937 ఫిబ్రవరి 17, 18 తేదీలలో అవతారుని జన్మదినం.**
2) **భారతీయ బాబా ప్రేమికులతో కలసి బాబావారు మెహెరాబాద్ కొండపై ఏర్పాటు చేసిన సమావేశం. ఈ రెండూ నేనెన్నటికీ** మరువలేని, మధురాతి మధురమైన క్షణాలు.
జొరాష్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం బాబావారి జన్మదినోత్సవాన్ని ఎంతో వైభవంగా

జరిపారు. సుమారు 40 రోజుల ముందు నుండి బాబా బర్త్‌డే ఏర్పాట్లు చేపట్టారు. ఆ రోజుల్లో బాబా కేవలం రెండు కప్పులు పాలతో ఉపవాసం ఉంటున్నారు. బాబా బర్త్‌డే నాడు ఆయన కేవలం మంచి నీళ్ళు మాత్రమే త్రాగి కఠిన ఉపవాసం ఉన్నారు. మేం కూడా ఆ రోజున కఠిన ఉపవాసం పాటించాం.

అంతేకాదు, సుమారు ఆరు వారాల ముందు నుండి, క్షణం తీరిక లేకుండా వున్నాం. బాబా పుట్టిన రోజున పేదలకు బియ్యం, కందిపప్పు పంపిణీ చేశారు.

ఇందుకోసం, చాలా ముందు నుండి కొన్ని వేల గుడ్డ సంచులలో బియ్యం, కందిపప్పులను నింపవల్సివచ్చింది. సుమారు 30 వేల మంది పేదవారు, నిమ్న కులాలవారు, రోగ గ్రస్థులు, ముఖ్యంగా కుష్టువారికి బాబా జన్మదినోత్సవం నాడు ఈ సంచీలను పంచిపెట్టారు. ఫిబ్రవరి 17న స్థానికులు అనేక మంది, వేల సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. ఆ రోజు మధ్యాహ్నం తెల్లని పంచి, నెత్తిపై గులాబి తల పాగాతో ఆరంగాం గ్రామస్థులు నృత్యం చేశారు. ఆ దృశ్యాన్ని మాటల్లో వర్ణించలేం.

ఫిబ్రవరి 18న జొరాస్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం బాబా జన్మదిన ఏర్పాటు చేశారు. పెద్ద వేదిక నిర్మించారు. బాబా ఆ వేదికపై కూర్చున్నారు.

గుల్మాయి బాబా పాదాలను పాలతో కడిగింది.

మెహెర్‌బాబా దివ్య కాంతులు వెదజల్లుతున్నారు. మా అందరితో కలసి బాబా సహపంక్తి భోజనం చేశారు. ఆ తర్వాత, ఓ రోజున మమ్మల్ని మెహెరాబాద్ కొండకు తీసుకెళ్ళారు. అక్కడ వుంటున్న భారతీయ బాబా స్త్రీ మండలి, పురుష మండలిని కలుసుకున్నాం. వారిని మాకు ఆ రోజున తొలిసారిగా పరిచయం చేశారు. బాబా ప్రేమికుడైన దాదా ఛాంజీ మెహెరాబాద్‌లో వున్న మండలిని మాకు పరిచయం చేశారు.

ఛాంజీ బాబాతోపాటు 1931లో లండన్ వచ్చాడు.

ఆ విధంగా ఆయనతో మాకు ముందునుండీ పరిచయముంది.

ఆ తర్వాత బాబా మండలివారందరితో కలసి శాఖాహార భోజనం చేశాం.

ఆ తర్వాత 7 నెలలకు జూలై 1937లో నాసిక్ ఆశ్రమాన్ని మూసివేసి, మూడు నెలల కోసం ఫ్రాన్స్ దేశంలోని **కేన్స్‌కు** బాబాతో ప్రయాణమయ్యాం. మాతోపాటు కొంతమంది భారతీయ బాబా ప్రేమికులు కూడా **కేన్స్** వచ్చారు.

ఆ తర్వాత నేను, నోరినా, రానోగెల్లీ బాబాతో కలిసి నవంబరు 1937లో తిరిగి ముంబాయికి వచ్చేశాం. అక్కడ్నుంచి నేరుగా కారులో మెహెరాబాద్‌కు వెళ్ళిపోయాం. మెహెరాబాద్ కొండపైనే మాకు తగిన బస ఏర్పాటు చేశారు. మెహెరాబాద్‌లో బస చాలా నిరాడంబరంగా వుంటుంది. అది అందరికీ తెలుసు. ఐతే, మేం సుఖంగా ఆనందంగా ఉండేందుకు బాబా – సాక్షాత్తూ ఈ యుగావతారుడు ఎన్నో విధాల ఏర్పాట్లు చేశారు. He is a perfect host.

**ఆయన ఒక గొప్ప అతిథి.** మెహెరాబాద్ కొండపైన గల వాటర్ ట్యాంక్‌లో రెండవ అంతస్తులో మాకు బస ఇచ్చారు. 20 మంది దాకా ఈ విశాలమైన గదిలో వుండేవాళ్ళం. ఈ ఎత్తైన గది కిటికీలలో నుండి చూస్తే, దాదాపు పింపల్‌గాంలో గల బాబా మనోనాశ్ కొండ కనిపించేది. ఆనాడు మెహెరాబాద్, పింపల్‌గాంల నడుమ ఎలాంటి ఎత్తైన నిర్మాణాలు లేవు.

కొండపైన అనేక రకాల పంటలు, కూరగాయలు, పూల తోటలు వుండేవి.
ఆవు, గుర్రం, గాడిద, కొన్ని పందులు, కుక్కలు, నెమలి, పక్షులు, బాతులు, కోళ్ళు, ఇలా ఇంకా అనేక రకాల జంతువులున్నాయి. ఇవన్నీ అవతారునికి ఇష్టమైన జంతుజాలం. మెహెర్‌బాబా మ్యాగజైన్ ఇక్కడున్న రెండు గదుల నుండే నిర్వహించేవారు. ఆ దరిమిలా ఈ గదిలో బాబా ఏకాంతవాసం ఏడాదిపాటు నిర్వహించారు.
మెహెరాబాద్ కొండపైన బాబా మాకు నిత్య జీవితంలో ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చారు.
నిరాడంబర జీవితం గడపటం ఒక్కటే కాదు,
మానవ జీవిత లక్ష్యం గురించి అనేక విధాలుగా, అనేక విషయాలు చెప్పేవారు.
బాబా కనుసన్నల్లో జరిగిన ఈ శిక్షణ ఒక అపురూపమైనది, అనిర్వచనీయమైనదీను.
కోపాన్ని జయించడం, అందరితో ప్రేమగా మసులుకోవడాన్ని బాబా నేర్పించారు.
ప్రేమ–సేవ, బాబా కార్యక్రమాలను విధేయతతో చేపట్టడం, ఇదే బాబా మాకు ఇచ్చిన శిక్షణ. బాబాతో వుంటున్న ఆయన ప్రేమికులు మెహెరా, మణి, నాజా, ఖుర్షీద్‌లు బాబా పట్ల వారు చూపే ప్రేమ, విధేయత మమ్మలందర్నీ
ఆశ్చర్యపరిచింది. ఆలోచింపజేసింది.
"All work is My work. Baba is so intensely practical"
క్లుప్తంగా, ఇదే బాబావారి సందేశం. ప్రతి ఏడాది..జొరాస్టర్ పుట్టినరోజు, శ్రీకృష్ణాష్టమి, క్రిస్మస్, దీపావళి, పార్శీయుల క్రొత్త సంవత్సర వేడుకలను ఎంతో వేడుకగా జరిపేవారు.
ఆ రోజున పంచభక్ష్యాలతో మా అందరికీ విందు వుండేది.
ఇన్ని పండుగలు జరిపినా, పండుగలకే పండుగ అన్నట్లు, ఫెస్టివల్ ఆఫ్ ఫెస్టివల్, నామటుకు బాబా పుట్టిన రోజు మాత్రమే పెద్ద పండుగగా వుండింది.
ఆ రోజున బాబా మాతో ఒక గంటసేపు ఎక్కువ గడిపేవారు.
ఉదయం 4.30 కల్లా బాబా పుట్టిన రోజు కార్యక్రమాలు మొదలయ్యేవి.
ఒక రోజున నేను, అమాయకంగా బాబాను ఇలా అడిగాను.
బాబా నీకు ... **ప్రార్థన చేయడంపై నమ్మకం ఉందా?** అని అడిగాను,
భగవంతుడిని ప్రార్థన చేయవల్సిన అవసరం ఉందా అన్నాను.
ఇందుకు బాబా ఇచ్చిన జవాబు, బాణంలా నా హృదయాన్ని తాకింది.
ప్రతి మనిషి భగవంతుడ్ని ప్రార్థించడం చాలా అవసరం! అన్నారు బాబా.

ఆత్మ ద్వారానే నీలో వున్న పరమాత్మను చూడగల్గుతావన్నారు బాబా.
అది ప్రార్ధన ద్వారానే సులువని బాబా అన్నారు.
ప్రార్థన ద్వారానే నీ లక్ష్యం నెరవేరుతుంది. నీవు అనుకున్నది సాధించగల్గుతావన్నారు.
ఫలితాన్ని దేవుడికి వదిలిపెట్టి మంచి పనులు చేయమన్నాడు గీతాచార్యుడు
అని బాబా గుర్తుచేశారు.

**బ్లూ బస్ యాత్ర (1938 – 1940):**

మెహెర్‌బాబా మస్తుల అన్వేషణలో భాగంగా బ్లూ రంగు గల బస్సులో విస్తృతంగా పర్యటించారు. ఈ బస్సులో బాబాతో పాటు స్త్రీ మండలి, మెహెరాబాద్ పాశ్చాత్య స్త్రీలు మొత్తం 20 మంది ప్రయాణించారు. **ఈ ప్రయాణ లక్ష్యం:**
1) మస్తుల అన్వేషణ 2) మెహెర్‌బాబా విశ్వ ఆధ్యాత్మిక కేంద్రాల ఏర్పాటుకు తగిన స్థల ఎంపిక 3) చారిత్రక, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల సందర్శన
అలాగే, బాబా తన మండలివారికి ఇచ్చే ఆధ్యాత్మిక శిక్షణ కొనసాగుతూనే వుంటుంది.
పురుష మండలి రైళ్ళలో, బస్సులో ప్రయాణించి బాబా వున్న చోట కలుసుకునేవారు.
బ్లూ బస్ ప్రయాణ విశేషాలు ఎంతో రమ్యంగా వుంటాయి.
తెల్లవారుఝామున 5.30 కే ప్రయాణం మొదలయ్యేది. అప్పటి కల్లా బ్రెక్‌ఫాస్ట్ పూర్తి చెయ్యాలి. **ఈ ప్రయాణంలో అనేక 'పదనిసల'కు కొదవేమీ లేదు.**
బాబావారికి ఆగ్రహం తెప్పించిన సంఘటనలకు తక్కువేమీ లేదు.
ఒకసారి ప్రయాణంలో బాబా సూట్‌కేసు గాయబ్ అయింది.
బాబా వస్తువులకు అత్యంత జాగ్రత్త, ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళం.
ఐనా, ఎంత జాగ్రత్తగా వున్నా, ఒకసారి అజాగ్రత్తకు లోనయింది.
ఈ బ్లూ బస్సుతో పాటు అక్కడక్కడ పడవల్లో కూడా ప్రయాణించాం. ఈ యాత్రలో దక్షిణాదిన సిలోన్‌కి వెళ్ళాం. ఉత్తరాదిన కోల్‌కత్తా దాకా వెళ్ళాం.
ఉత్తరాదిన ముల్తాన్, క్వెత్తా దాకా, పశ్చిమాన గుజరాత్, గోవా దాకా ప్రయాణించాం.
రమారమిన 2/3 వంతు భారతదేశాన్ని బ్లూ బస్‌లో చక్కబెట్టాం. అప్పటికింకా పాకిస్తాన్ ప్రత్యేక దేశంగా ఏర్పాటు కాలేదు. నేటికీ భారతదేశంలో రోడ్ల గురించి తక్కువగానే మాట్లాడాలి. ఆ రోజుల్లో మరెంత ఘోరంగా ఉండిందో, ఎవరికి వారుగా ఊహించుకోవచ్చు.
అందుకే బ్లూ బస్ యాత్ర వినోధభరితం కాదని కిట్టీ దేవీ వ్యాఖ్యానం.
మా ఆడవాళ్ళ మధ్య తగాదాలు, మాట పట్టింపులు, ముక్కు మూతి విరుపులు, నొసటి వెక్కిరింపులు, అహంకారాలు, అలకలు,
వెరసి పాపం బాబా ఈ ప్రయాణంలో మాతో ఎంత విసిగిపోయారో కదా అనిపిస్తుంది.
సాయంత్రం అయ్యేసరికి మాలో ఒక్కరురూ ఒక్కొక్క మాదిరిగా తయారయ్యేవారు.

ఆకలితో కోపం, ప్రయాణపు అలసటతో డస్సి పోయి, నీరసంగా,
పలకరిస్తే మీద పడి రక్కేసేలా ఒక్కొక్కరు ఒక్కో రీతిగా వుండేవారు.
ఇదంతా కూడా అవతారుని ఆధ్యాత్మిక శిక్షణలో భాగమేనని నాకిప్పుడు అనిపిస్తుంది.
మాతో వచ్చిన బాబా ప్రేమికురాలు - ఆమె పేరు వాలూ. ఆమెది ఓ విచిత్రం.
మా బస్సు యాత్ర ప్రారంభమవ్వడానికి ఒకటి రెండ్రోజులు అటూ ఇటుగా ఆమె
కట్టుకున్న చీరకు నిప్పంటుకుంది. దాంతో ఆమె కాలు కాలింది.
డాక్టర్లు ఆమె ప్రయాణం వాయిదా వేసుకోమని, విశ్రాంతి అవసరమని సూచించారు.
ఆమెను మెహెరాబాద్‌లోనే వుండమన్నారు. అయితే,అందుకు బాబా ఒప్పుకోలేదు.
అనుకున్న విధంగా అందరూ బయల్దేరాల్సిందేనని హుకుం జారీచేశారు.
నా పనిలో "మాయ" జొరబడగూడదన్నారు. బాబా ఈ యాత్రలో మస్తుల అన్వేషణకు
ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే అనేక పర్యాటక ప్రదేశాలు, పలు మతాలకు చెందిన
ఆధ్యాత్మిక ప్రదేశాలను చూపించారు.
1941-49 మధ్య కాలంలో మెహెరాబాద్ ఆశ్రమంలో చాలా మార్పులు వచ్చాయి.
ఒక రోజున బాబా మాతో మాట్లాడుతూ, నోరినా, ఎలిజెబెత్, నాడినేలను అమెరికా
పంపివేస్తున్నట్లు ప్రకటించారు. వారిని అక్కడికి వెళ్ళి తన కార్యక్రమాలు చేపట్టాలని
బాబా కోరారు. 1944లో బాబా మెహెరాబాద్ నుండి పింపల్‌గాంకు తన నివాసాన్ని
మార్చారు. ఆయనతో పాటు కొద్దిమంది స్త్రీ - పురుష మండలిని తీసుకెళ్ళారు.
మిగిలిన వారందరినీ మెహెరాబాద్‌లో వుండమన్నారు.
1946లో మరో పాశ్చాత్య బాబా ప్రేమికురాలు ఐరిన్ బిల్లూ, మార్గరెట్ క్రాస్కె లను
తమ స్వదేశం స్విర్జర్లాండ్, ఇంగ్లాండ్‌లకు తిరిగి వెళ్ళమని ఆదేశించారు.
భారతీయ ప్రేమికులను కూడా చాలామందిని వారి స్వగ్రామాలకు పంపివేశారు.
ఏ రోజున ఎవరి వంతు వస్తుందోనని ఎవరికి వాళ్ళం తరచు ప్రశ్నించుకునేవాళ్ళం.
1949 జూలైలో బాబా 40 రోజులపాటు కఠిన ఉపవాసం, ఏకాతవాసం చేపట్టారు.
ఈ సమయంలో బాబా ఎక్కువ గంటలు బ్లూ బస్‌లో గడిపారు.
ఏకాంతవాసం నుండి బయటకు వస్తూనే **"నవ జీవనం"** గురించి ప్రకటించారు.
మెహెరాబాద్ ఆశ్రమం రద్దు గురించి ప్రకటించారు.
నన్ను, అలాగే మాలో కొంతమందిని బొంబాయికి పంపారు. అక్కడ టీచరుగా
ఉద్యోగంలో చేరాను. అయితే నా అదృష్టం ఏమంటే బాబా నవజీవనంలో ఉండగా
ఆయన మహాబలేశ్వర్, సతారాలకు వచ్చినప్పుడు ఆయన్ని కలుసుకునే అవకాశం
నాకు కల్పించారు. అది నా అదృష్టం. బాబా నవజీవనం ముగింపు రోజులను
పింపల్‌గాంలో గడిపారు. 1951 అక్టోబరులో బాబా నన్ను పింపల్‌గాంకు రమ్మనమని
కబురు చేశారు. అప్పట్లో నేను చేస్తున్న ఉద్యోగాన్ని వదిలిపెట్టి మెహెరాబాద్‌కు

రమ్మనమని బాబా ఆదేశించారు. బాబా తన నవజీవనం 1952 ఫిబ్రవరి 12న ముగించారు. ఆ రోజు తనకు నిజమైన జన్మదినమని ప్రకటించారు.
ఆ తర్వాత రెండు నెలలకు 1952 ఏప్రిల్ 18న బాబా బొంబాయి నుండి విమానంలో అమెరికా బయల్దేరారు. నాతోకల్పి మొత్తం 12 మంది స్త్రీ – పురుష మండలి సభ్యులు బాబాతోపాటు అమెరికా పర్యటనలో పాల్గొన్నాం.
ఏప్రిల్ 20, 1952న బాబాతోపాటు మిర్టిల్ బీచ్‌లో బస చేశాం.
ఆ సమయంలో బాబా నాలుగు నెలలు అమెరికాలో పర్యటించారు.
ఆ సమయంలోనే కాలిఫోర్నియాలోని ఓక్లహోమా దగ్గర బాబా ప్రయాణిస్తున్న కారు ఘోర ప్రమాదానికి గురయ్యింది. 1952 జూలై చివరి వారంలో బాబా అమెరికా నుండి బొంబాయికి తిరుగు ప్రయాణమయ్యారు. ఆ పర్యటనలో నేను బాబాతో ఇండియాకు రాలేదు. బాబావారి ఆదేశాల మేరకు మిర్టిల్‌బీచ్ నిర్వహణలో సహకరిస్తూ అక్కడే ఉండిపోయాను. సుమారు 15 సంవత్సరాలు మెహెర్‌బాబా సన్నిధిలో బాబావారి ఆశ్రమవాసిగా వున్నాను. **బాబావారి ఆశ్రమంలో బాబా నేర్పించింది ఏమిటి? లేదా ఆయన సన్నిధిలో నేను తెలుసుకున్నది ఏమిటి?** ఈ ప్రశ్న నాలో తలెత్తింది.
ఈ ప్రశ్నలకు ఆమె ఇచ్చిన జవాబుతో ఈ శీర్షికను ముగించుదాం!!
అమె జవాబు ఇలా వుంది. ఆధ్యాత్మిక విషయాలను ఆచరణలో అమలు చేయాలి. అవతారుడు నిజ జీవితంలో ప్రేమ, విధేయత, నిస్వార్థ సేవలను ఆచరించాడు. ఈ విషయమై ఆయన ఎన్నడూ పెద్ద ఎత్తున ఉపన్యాసాలు, బోధనలు, ప్రవచనాలు మాకివ్వలేదు. అదే సమయంలో ఆయన ఎన్నడూ తాను చెప్పిన సందేశాన్ని తు.చ. తప్పక స్వీకరించమని గానీ, బాబా ప్రవచనాలను గట్టి నమ్మకంతో అంగీకరించమని గానీ బోధించలేదు. మాలో అహంకారం, స్వార్థం, క్రోధం ఎలా ఉన్నాయో ఆయన అనేక సందర్భాలలో కళ్ళకు కట్టినట్లు చూపించాడు. మెహెర్‌బాబా సాక్షాత్తూ ఈ యుగావతారుడు. పరబ్రహ్మ, పరమాత్మ. ప్రేమ మహాసాగరుడు.
ఇది నా స్వీయ అనుభవం. అక్షర సత్యం. 1933లో మెహెర్‌బాబా లండన్ పర్యటనలో అన్న మాటలివి. "నా నిజ స్వరూపాన్ని నీవు దర్శించ లేవు. నేను మీరు చూస్తున్న ఈ దేహాన్ని కాదు. నా నిజస్వరూపం దివ్యకాంతులీనుతుంది. నేను ప్రేమ మహా సాగరుడను. I am life Eternal. ఈ మాటలు నా హృదయంపై చెరగని ముద్రవేశాయి.
నేను బోధించుటకు రాలేదు. మేల్కొల్పుటకే వచ్చానన్నారు మెహెర్‌బాబా.
సుమారు అర్ధ శతాబ్దం పైగా బాబా సేవలో గడిపిన కిట్టీ దేవీని మెహెర్‌బాబానే స్వయంగా ఎంపిక చేసుకున్నారనొచ్చు.
ఆమె ధన్యజీవి. **అవతార్ మెహెర్‌బాబా కీ జై.**

*

## విశాఖ

శ్రీ కె.వి.రత్నం, విశాఖపట్నం గారి ఇంట్లో 2014 అక్టోబరు 16న అవతారుడు నెరపిన నవజీవనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఒక ప్రత్యేక సంకీర్తన సహవాస్ నిర్వహించినట్లు శ్రీ ఎన్ వి యస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున విశాఖలో హుదూద్ తుఫాన్‌తో అతలాకుతలమైనా కార్యక్రమం విజయవంతమైందన్నారు.

## తాడేపల్లిగూడెం

ఖోజాగూడాలో మనోనాశ్ గుహ వద్ద 19.10.2014 ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లి బాబా సెంటర్ నిర్వహించిన ప్రత్యేక సహవాస్‌లో తాడేపల్లిగూడెం కేంద్రం నుండి 75 మంది బాబా ప్రేమికులు ప్రత్యేకంగా హాజరయ్యారు. అలాగే, 18.10.2014 శనివారం 'జూబ్లీహిల్స్' కేంద్రంలో బాబా సన్నిధిలో గడిపినట్లు డాక్టర్ విజయసారధి తెలిపారు.

## రామచంద్రపురం

రామచంద్రపురం, ఉంగుటూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలోని మెహెరాస్తానా ఆధ్యాత్మిక కేంద్రం 13వ వార్షికోత్సవం 16.11.2014న జరుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## తణుకు

15వ మెహెర్ ప్రేమిక సహవాస్ పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో 16.11.2014న ఉదయం 8 గంటల నుండి జరుగునని శ్రీ పి.వి.యస్.యన్. శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## జీవిత సభ్యులు - సోషల్ ఆడిట్

అవతార్ మెహెర్‌బాబా సందేశాల వ్యాప్తికై అంకితమైన మాస పత్రిక మెహెర్‌బాబా. మీ బంధు, మిత్రులు చేత ఒక్కొక్కరు కనీసం ఒకరిద్దరినైనా సభ్యులుగా చేర్పించండి. మెహెర్‌బాబా నామవ్యాప్తికి కృషిచేయండి. మెహెర్‌బాబా పత్రిక ప్రారంభం నుండి 2014 నవంబరు 12, వరకు జీవిత సభ్యత్వం చెల్లించినవారు మొత్తం 800 పైగా ఉన్నారు. జీవిత సభ్యుల వివరాలను సంబంధితులందరికీ తెలియజేసేలా జిల్లాలవారీగా ప్రతినెలా కనీసం ఒకట్రొండు జిల్లాల చొప్పున వీలువెంబడి ప్రచురించాలని నిర్ణయించడమైంది. తప్పొప్పులుంటే సరిదిద్దుకోవడానికి, సంపూర్ణ పారదర్శకత కోసం మేం చేసే ఈ ప్రయత్నంలో దయచేసి సహకరించవల్సింది. మరిన్ని వివరాలకు ఫోన్: 99595 53218 లేదా malladisukku@gmail.com. తెలియజేయండి!!

# జీవిత సభ్యులు - అనంతపురం

## 2002 - సెప్టెంబరు 2014 వరకు

| | | | |
|---|---|---|---|
| 1 | Hanumanbaba, Kadiri | Jun, 02 | 1000 |
| 2 | Madangopal, Kadiri | Aug, 02 | 1000 |
| 3 | Balaramaiah P | July, 04 | 1000 |
| 4 | Govind G. | Feb, 05 | 1000 |
| 5 | Rajendra Prasad .A, MUDIGUBBA | Nov, 05 | 1000 |
| 6 | Sujatha Ramesh | Feb, 06 | 1000 |
| 7 | K.Hariprasad | Oct, 06 | 1000 |
| 8 | G. Kashidhar | May, 08 | 1000 |
| 9 | V. Raja Kumar | Nov. 08 | 1000 |
| 10 | Sunku Krishna Murthy | Nov. 08 | 1000 |
| 11 | Santosh Ceramics C/o S. Krishna Murthy | Nov. 08 | 1000 |
| 12 | G. Mohan Dass, Dharmavaram | Feb, 09 | 1000 |
| 13 | P. Venkateshwarlu, Parigi, Hindupuram | Feb, 09 | 1000 |
| 14 | DNM Prabhakar, Dharmavaram | Feb, 09 | 1000 |
| 15 | K.N.Sriram, Hindupur | Oct. 09 | 1000 |
| 16 | K.B.S. Murthi, Puttaparthi | Jan, 12 | 1000 |
| 17 | H.B. Radha Swami, Guntakal | Feb, 12 | 1000 |
| 18 | G. Sasidhar, Darmavaram | Feb, 12 | 1000 |
| 19 | G. Manjula, Dharmavaram | July, 12 | 1000 |
| 20 | S. Padmanabhaiah | Aug, 12 | 1000 |
| 21 | A.S. Manjunath, Agali | Feb - 14 | 1000 |
| 22 | M.G. Ramesh Babu, Hindupur | Mar - 14 | 1000 |
| 23 | Harinath Gupta, Kadiri | Feb, 13 | 1000 |
| 24 | D. Srinivasulu, Dharmavaram | Feb, 13 | 1000 |
| 25 | A. Rama Subbaiah, Kadiri | Feb, 13 | 1000 |
| 26 | V. Jaya Lalitha, Dharmavaram | Feb, 13 | 1000 |

## జీవిత సభ్యత్వం రెండు దఫాలుగా చెల్లించినవారి వివరములు
### 2002 – సెప్టెంబరు 2014 వరకు, అనంతపురం

| | | | |
|---|---|---|---|
| 27 | Adi Sheshu .R, DHARMAVARAM | Feb, 10 | 500 |
| | Adisheshu .R. , Dharmavaram | July, 09 | 500 |
| 28 | Aravinda Raj, G. Dharmavaram | Feb, 09 | 500 |
| | Aravinda raj,G. | Feb, 10 | 500 |
| 29 | Jaya Sree, | Feb, 10 | 500 |
| | Jaya Sree, | Aug,11 | 500 |
| 30 | Padmavathi, G. Kadiri | Mar, 09 | 500 |
| | Padmavathi,G. Kadiri | Aug, 09 | 500 |
| 31 | Shivaprasad M. | Feb, 04 | 500 |
| | Siva Prasad M | Feb, 05 | 500 |
| 32 | Venkatesh,P. Dharmavaram, | Feb, 09 | 500 |
| | Venkateshwarlu,P. Dharmavaram | July, 09 | 500 |
| 33 | Hari Prasad,B. Hindupur | Sep, 09 | 500 |
| | Hari Prasad, Hindupur | Feb, 13 | 500 |
| 34 | Krishna Naik, B.kurumamidi | Oct. 09 | 500 |
| | B. Krishna Naik, Kadiri | Feb, 13 | 500 |
| 35 | Gupta CR | May, 05 | 500 |
| | C.R. Gupta | Feb, 13 | 500 |
| 36 | Nagabhusanam N.S. | Feb, 12 | 500 |
| | N.S. Nagabhushanam | Feb - 14 | 500 |

## జీవిత సభ్యత్వం కొరకు రూ. 500 మాత్రమే చెల్లించినవారి వివరములు
### 2002 –సెప్టెంబరు 2014 వరకు, అనంతపురం

| | | | |
|---|---|---|---|
| 1 | Chinnareddy, Hindupuram | April. 11 | 500 |
| 2 | Keshawa Murthy,R. Dharmavaram, | Feb, 09 | 500 |
| 3 | Meher Krupa ,R. Kadiri | Jan. 08 | 500 |
| 4 | Nallappa T. | July ,11 | 500 |
| 5 | Raghu Ram,P. Dharmavaram | July, 10 | 500 |
| 6 | Ravi Kumar A Hindupur | Jun, 02 | 500 |
| 7 | M. Aswardha Narayana | June, 13 | 500 |

# జీవిత సభ్యతం

**2014 అక్టోబరు - నవంబరు నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | నవంబరు | పి. ఝాన్సీలక్ష్మి, హైదరాబాద్ | రూ. 1000.00 |
| | | **మొత్తం** | **రూ. 1000.00** |

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.
**SB A/C NO: 173201000027973. IFSC CODE: IOBA 0001732.**

# మా అడ్రస్:

ఎడిటర్, మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,
యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ పోస్టు
సికింద్రాబాద్-500087
ఫోన్:ట99595-53218,
**email: malladisukku@gmail.com**

# హెల్ప్‌లైన్

ప్రతి నెలా 25లోగా మెహెర్‌బాబా పత్రిక పోస్టులో మీకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఐతే, ఏ కారణంగానో నెల చివరిదాకా కూడా పత్రిక పోస్టులో మీకు రాకుంటే హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి (98492 42284), శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ ఇ-మెయిల్ అడ్రస్ పంపితే పత్రికను ఇంటర్‌నెట్‌లో పంపగలం.**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month